KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 సంచిక : 180 మంగళవారం 17 మార్చి 2026 పేజీలు 8 వెల : 05

## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

» గిరిజన హక్కుల పరిరక్షణెళి ధ్యేయం

» గిరిజనులతో మాటామంతి'లో జనసేనాని





## ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

# ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన

- » 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు
- » 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- » దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది
- » ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి
- » గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల పెట్టుబడులు
- » హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు
- » రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- » మూసీనది ప్రక్షాళనకు పథకాల రచన చేపట్టాం
- » ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరిక
- » తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- » తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్ శుక్లా

**హైదరాబాద్,మార్చి16 :**

ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరాబాద్‌లోని జీహెచ్‌ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. జీహెచ్‌ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన

మిగతాది 2లో



## పొట్టి శ్రీరాములు

# విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

- స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం
- అహింసా మార్గంలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి
- 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం
- అమరావతిలో ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

**అమరావతి,మార్చి16 :**

అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఒక చరిత్ర అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం చేశామని చెప్పారు. అహింసా మార్గంలో ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాముల త్యాగం ఈ తరం వాళ్లు తెలుసుకోవాలన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాముల 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, టీజీ భరత్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, టీజీ భరత్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

మిగతాది 2లో



## కవి నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

- కరోనా కష్టాలపై రాసిన అనిమేషకు గాను అవార్డు ప్రకటన
- సిధారెడ్డికి అవార్డుపై సాహితీవేత్తలు, కెసిఆర్, కెటిఆర్ హర్షం

**హైదరాబాద్,మార్చి16 :**

2 లో



## ఒక మనిషి త్యాగం ..ఒక జాతి గౌరవం

– నివాళి అర్పించిన మంత్రి లోకేశ్

**అమరావతి,మార్చి16 :**

అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతి లోని శాఖమూరులో 58 అడుగుల ఎత్తైన భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు.



2లో..

## తెలుగు జాతి కోసం

# ప్రాణ త్యాగం

» అమరజీవి పొట్టి శ్రీరాములు » నివాళి అర్పించిన డిప్యూటి సిఎం పవన్

**అమరావతి,మార్చి16**

తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సిలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళిగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



2లో..

# ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

## గన్‌పార్క్ వద్ద అమరులకు కెటిఆర్ తదితరుల నివాళి

**హైదరాబాద్,మార్చి16 :**

ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఠంచనుగా పడేదని గుర్తుచేశారు. అదే కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండిపోతున్నా రైతుబంధు దిక్కులేదని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు.



2 లో

# తెలంగాణ నీటి హక్కుల్ని ఏపీ కాలరాస్తుంది: హరీశ్ రావు

తెలంగాణ నీటి హక్కులను ఏపీ కాలరాస్తోందన్నారు మాజీ మంత్రి హరీశ్ రావు. 775 టీఎంసీల నీళ్లు గోదావరిలో తీసుకోవాలని ఏపీ కుట్రపన్నుతోందని విమర్శించారు. తెలంగాణ నీళ్లను ఏపీ దోచుకుపోతున్నా సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడం లేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అండ చూసుకుని ఏపీ ప్రభుత్వం రెచ్చిపోతుందన్నారు.



మిగతాది 2లో

# గవర్నర్ ప్రసంగం డొల్ల...

# చిత్తు కాగితంతో సమానం

- కొత్త గవర్నర్‌తో అబద్దాలు చెప్పించిన కాంగ్రెస్
- ఆరు గ్యారెంటీల ప్రస్తావన లేకుండా చేశారు
- మహిళలకు ఇస్తామన్న 2500 హామీ ఏమయ్యింది
- గవర్నర్ ప్రసంగంపై బిఆర్ఎస్ నేతల విమర్శలు

**హైదరాబాద్,మార్చి16 :**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో తొలిరోజు నూతన గవర్నర్ ప్రసంగం లో అబద్దాలు పలికించారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం మొత్తం డొల్ల అని, చిత్తు కాగితంతో సమానమని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన గవర్నర్ తో ఈ ప్రభుత్వం పచ్చి అబద్దాలు చెప్పించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన స్కీంల గురించి గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని,ఉన్నదల్లా కాంగ్రెస్ స్కాముల గురించే ఉందని అన్నారు. గవర్నర్ ప్రసంగంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, 6 గ్యారంటీలు, 420 హామీల పై గవర్నర్ ప్రసంగంలో లేదని పేర్కొన్నారు.మహిళలకు ఇస్తామని చెప్పిన రూ. 2,500 గురించి ప్రస్తావనే తేలేదని ,రెండేళ్ల నుంచి మహిళలను మోసం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. స్కాముల గురించే ఉందని అన్నారు. గవర్నర్ ప్రసంగంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, 6 గ్యారంటీలు, 420 హామీల పై గవర్నర్ ప్రసంగంలో లేదని పేర్కొన్నారు.మహిళలకు ఇస్తామని చెప్పిన రూ. 2,500 గురించి ప్రస్తావనే తేలేదని ,రెండేళ్ల నుంచి మహిళలను మోసం చేస్తూనే ఉన్నారని

## కాంగ్రెస్‌ను వీడుతున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి?

**జగిత్యాల:**



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్‌ను వీడుతున్నట్లు మాజీ మంత్రి, సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి తన అనుచరులతో తెలిపారు. ఈ నెల 25న బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు సమాచారం. గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి జీవన్‌రెడ్డి సేవలందించారు. అయితే, రెండేళ్ల క్రితం పార్టీలో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో ఆయనకు పొసగడం లేదు. సంజయ్ కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి జీవన్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో ప్రాధాన్యం లేనందునే పార్టీని వీడుతున్నట్లు సమాచారం. జగిత్యాలలో భారీ సభ ఏర్పాటు చేసి గులాబీ కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది.



## క్యూర్ పరిధిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు

- అర్హులకే ఇళ్లు, అక్రమార్కులకు చెక్
- నివాసంలో లేని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్దిదారులకు నోటీసులు
- ఏప్రిల్ 30వరకు గడువు
- అనర్హుల స్థానంలో అర్హులకు కేటాయిస్తాం
- క్యూర్ పరిధిలో హౌసింగ్ పై
- మంత్రులు శ్రీధర్‌బాబు, అజారుద్దీన్, పొన్నంతో మంత్రి పొంగులేటి సమీక్ష

మిగతాద్ది 2 లో

# కవి నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ కవి, రచయిత నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు 2025 లభించింది. ఆయన కవితా సంపుటి 'అనిమేష' లో కరోనా కాలంలో ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాలను, మానవ సంబంధాల విచ్ఛిన్నతలను హృద్యంగా చిత్రీకరించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్‌గా, మంజీరా రచయితల సంఘం ద్వారా తెలుగు సాహిత్యానికి కొత్త ఊపునిచ్చి, తెలంగాణ ఉద్యమానికి తన కవిత్వం ద్వారా గొప్ప సహకారానిచ్చిన ఆయన తెలంగాణ సాహిత్యానికి గర్వకారణం. నందిని సిధారెడ్డి తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్‌గా పనిచేశారు. తన కలం ద్వారా తెలంగాణ సంస్కృతి, ఆత్మ, జీవన విధానాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా తెలంగాణ సాహిత్యానికి అగ్రగామిగా నిలిచారు. ఆయన రచనలు కేవలం కవిత్వం మాత్రమే కాక, తెలంగాణ జీవితం, ప్రజల సమస్యలు, ఉద్యమం వంటి అంశాలను స్పష్టంగా ప్రతిబింబిస్తాయి. మెదక్ జిల్లా కేంద్రంగా 'మంజీరా రచయితల సంఘం' స్థాపించి, ఎందరో వర్ధమాన కవులను, రచయితలను ప్రోత్సహించారు. సాహిత్యానికి ప్రాంతీయతను అద్దడంలో ఆయనది ప్రత్యేక శైలి. ఈ సంఘం ద్వారా తెలుగు సాహిత్యంలో నూతనవాణి, విభిన్న అభివ్యక్తులు, సామాజిక చైతన్యానికి వేదికైంది. ఈ సంఘం తెలుగు సాహిత్యానికి కొత్త వన్నె తెచ్చి, యువ రచయితలకు ప్రేరణనిస్తూ, తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను, ఆవశ్యకతను తన సృజనాత్మక రచనల ద్వారా చాటుతూ తెలంగాణ ఉద్యమానికి గొప్ప ఊపునిచ్చింది. ఈ అవార్డు తెచ్చిపెట్టిన 'అనిమేష' కవితా సంపుటి కేవలం అక్షరాల కూర్పు కాదు అది ఒక కాలానికి దర్పణం. ప్రపంచాన్ని వణికించిన కరోనా కాలంలోని సామాజిక పరిస్థితులు, మానవ సంబంధాలు, వలస కూలీల కష్టాలు, ఒంటరితనాన్ని ఈ సంపుటిలో కళ్లకు కట్టారు. 'అనిమేష'లో కరోనా సమయంలో ప్రపంచం ఎదుర్కొన్న సామాజిక, ఆర్థిక, మానవ సంబంధ సమస్యలను నందిని సిధారెడ్డి హృద్యంగా చిత్రీకరించారు. మానవ సంబంధాల విచ్ఛిన్నత, సమాజంలో ఒంటరితనం, ఆందోళన, సామాజిక కలతలను ప్రతిబింబింపజేసే నందిని సిధారెడ్డి కవిత్వం పాఠకులకు ప్రేరణగా నిలుస్తోంది. 'నాగేటి సాల్లళ్ల నా తెలంగాణ' వంటి పాటల ద్వారా తెలంగాణ పల్లె జీవనాన్ని, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పాటలు ప్రజలను ఉద్రూతలూగించడమే కాకుండా, స్వరాష్ట్ర ఆకాంక్షను బలోపేతం చేశాయి. తెలంగాణ స్వతంత్ర రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో నందిని సిధారెడ్డి పాటలు, కవిత్వం ద్వారా ప్రజలను ఆలోచింపజేశారు. ఆయన రచనలు రాష్ట్ర ఉద్యమానికి ఉత్సాహాన్ని నింపాయి. ప్రజల సమస్యలను కవిత్వం ద్వారా తెలియజేయడం, ఉద్యమ కవిగా ప్రజల అభిమానాన్ని పొందడం ఈ విధంగా తెలంగాణ ఉద్యమంలో నందిని సిధారెడ్డి కీలక పాత్ర పోషించారు. నందిని సిధారెడ్డి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందడం తెలంగాణ సాహిత్యానికి, సమాజానికి, సాంస్కృతికంగా గర్వకారణమని సాహితీ లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. ఆయన కృషి, తెలుగు సాహిత్యానికి చేసిన విశిష్టమైన సేవలు గుర్తింపుగా నిలిచాయి. తెలంగాణ ఆత్మ, జీవితం, సంస్కృతిని ప్రపంచానికి చాటిన రచయితగా నందిని సిధారెడ్డి ప్రత్యేక స్థానాన్ని సంపాదించారని సాహితీ లోకం తెలిపింది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత, భాషా సాహిత్యాల వికాసం కోసం ఏర్పాటు చేసిన తెలంగాణ సాహిత్య అకాడమీకి తొలి ఛైర్మన్‌గా నందిని సిధారెడ్డి సేవలు అందించారు. ప్రాచీన సాహిత్యం నుంచి ఆధునిక సాహిత్యం వరకు అనేక పుస్తకాలను ఆయన వెలుగులోకి తెచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా అందించే, అత్యున్నత 'కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు -2025 ' ఈసారి ప్రముఖ తెలంగాణ కవి, రచయిత, నందిని సిద్దారెడ్డి కి దక్కడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నందిని సిద్దారెడ్డిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కరోనా సందర్భంగా ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాన్ని, ముఖ్యంగా మానవ సంబంధాల విచ్ఛిన్నతలను కవిత్వం ద్వారా హృద్యంగా చిత్రీకరించిన, దీర్ఘ కవితా సంపుటి ' అనిమేష'కు ఈ అవార్డు రావడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణ మట్టివాసన తెలిసిన కవిగా, తన సాహిత్యం ద్వారా తెలంగాణ జీవితాన్ని అక్షరబద్ధం చేసిన తెలంగాణ గర్వించదగ్గ కవి, నందిని సిధారెడ్డి అని కొనియాడారు. మెదక్ జిల్లా కేంద్రంగా మంజీరా రచయితల సంఘం ఏర్పాటుచేసి, అన్ని వర్గాల ప్రజా సమస్యలు, సామాజిక సమానత్వం కోసం రచనలు చేస్తూ తమ కలాన్ని, గళాన్ని విప్పారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో తన పాట, సాహిత్యం ద్వారా ప్రజలను ఆలోచింపజేస్తూ, ఉద్యమ కవిగా తెలంగాణ ప్రజల అభిమానాన్ని సిధారెడ్డి చూరగొన్నారని పేర్కొన్నారు. ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అత్యున్నత పురస్కారం లభించడం యావత్ తెలంగాణకే గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా సిధారెడ్డికి తన తరఫున , పార్టీ తరఫున మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. నందిని సిధారెడ్డి ఆధునిక తెలుగు కవిత్వంలో ఎన్నో పరిశోధనలు చేసి, తన అమూల్యమైన రచనలతో తెలుగు సాహితీ రంగానికి విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. మంజీరా రచయితల సంఘం స్థాపించి తెలుగు సాహిత్యానికే వన్నె తెచ్చిన ఆయన కృషి మరువలేనిదన్నారు. ముఖ్యంగా తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను, ఆవశ్యకతను తన శక్తివంతమైన పాటలతో చాటుతూ, తెలంగాణ ఉద్యమానికి ఒక గొప్ప ఊపునిచ్చిన ప్రజా కవిగా ఆయనను అభివర్ణించారు. సాహిత్య రంగంలో అత్యున్నత పురస్కారమైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును సిధారెడ్డి గెలుచుకోవడం వారి సాహిత్య ప్రస్థానానికి దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని, సంస్కృతిని తన కలం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన ఆయనకు ఈ పురస్కారం దక్కడం సముచితమని అన్నారు.

గర్వించదగ్గ కవి, నందిని సిధారెడ్డి అని కొనియాడారు. మెదక్ జిల్లా కేంద్రంగా మంజీరా రచయితల సంఘం ఏర్పాటుచేసి, అన్ని వర్గాల ప్రజా సమస్యలు, సామాజిక సమానత్వం కోసం రచనలు చేస్తూ తమ కలాన్ని, గళాన్ని విప్పారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో తన పాట, సాహిత్యం ద్వారా ప్రజలను ఆలోచింపజేస్తూ, ఉద్యమ కవిగా తెలంగాణ ప్రజల అభిమానాన్ని సిధారెడ్డి చూరగొన్నారని పేర్కొన్నారు. ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అత్యున్నత పురస్కారం లభించడం యావత్ తెలంగాణకే గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా సిధారెడ్డికి తన తరఫున , పార్టీ తరఫున మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. నందిని సిధారెడ్డి ఆధునిక తెలుగు కవిత్వంలో ఎన్నో పరిశోధనలు చేసి, తన అమూల్యమైన రచనలతో తెలుగు సాహితీ

# తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం

మొదటిపేజీ తరువాయి

విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహానుభావుడని అన్నారు. స్వాతంత్ర్య సమర కాలంలో మహాత్మా గాంధీ 'నా వెంట 11 మంది ఉంటే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను' అన్న మాటలను గుర్తుచేశారు. అలాంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గవర్నర్ ప్రసంగం డొల్ల... చిత్తు కాగితంతో సమానం

మొదటిపేజీ తరువాయి

రైతులు, నిరుద్యోగులు వృద్ధులు , వితంతువులు , వికలాంగుల గురించి ప్రస్తావనే తేలేదని పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన రైతు బంధు కూడా సక్కగా రావడం లేదని రైతులు నిలదీస్తు న్నారని వివరించారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి మేము ఇచ్చామని చెప్పుకుంటున్నారు. 12 వేల ఉద్యోగాలు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని గవర్నర్ తో అబద్ధం చెప్పించారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు అయ్యేంత వరకు పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు చట్ట బద్ధత కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ముగిసేంత వరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపామని వెల్లడించారు. అసెంబ్లీ సాక్షిగా ఆరు గ్యారెంటీలకు చట్ట బద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ చెప్పిందని, అసెంబ్లీ దేవాలయం లాంటిది, దేవాలయం లాంటి అసెంబ్లీలో అబద్దాలు చెప్పారని ఆరోపించారు. కొత్తగా వచ్చిన గవర్నర్ తో అబద్దాలు చెప్పించారని, అబద్దాలు చెప్పినందుకు గవర్నర్ దేవాలయాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు. అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల్లో గవర్నర్ చేత కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధం చెప్పించిందని ఎమ్మెలేయ పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ఆరు గ్యారెంటీ ల గురించి గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పేర్కొన్నారు. మొదటి వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లకు పైగా అవుతుంది. ఇచ్చిన హామీలపై గవర్నర్ ప్రసంగంలో ఉంటుందేమో అనుకున్నాం. కాని ఆ ఊసే లేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడో బ్జడెట్ ప్రవేశ పెడుతుందని అన్నారు. రైతు భరోసా 15 వేలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదు. రైతు భరోసా ఇస్తున్నాం. రైతుల అకౌంట్లో పడుతుందో, లేదో నాకు తెలియదని రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా మాట్లాడారని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి , తులం బంగారం ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదు. ఒకే ఇంట్లో ఇద్దరికి పించన్లు ఇస్తామని చెప్పారు. యువకులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ అంశాలు గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని అన్నారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి యువకులను రెచ్చగొట్టారని ఆరోపించారు.

# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

మొదటిపేజీ తరువాయి

మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఆర్ఓబిలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నా మని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ చుట్టూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోందని గవర్నర్ వెల్లడించారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరాయన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి రేర్ నమూనా రూపొందించామని తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలుకు 99 రోజుల కార్యాచరణ రూపొందించి నట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 64,697 పిటిషన్లలో 47,670 పరిష్కరించామని గవర్నర్ శివప్రతాప్ శు క్లా పేర్కొన్నారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందనిశుక్లా అన్నారు. ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. శ్రమించేతత్వం గల తెలంగాణ ప్రజలకు శు భాకాంక్షలు. ప్రజా కేంద్రీకృత పాలన ప్రభుత్వ విధానం. విజన్-2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించాం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నాం. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా. జీహెచ్ఎంసీని ఇటీవలే 3 కార్పొరేషన్లుగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించాం. హైడ్రా ద్వారా రూ.60వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం.23వ బయో ఆసియా సదస్సు ద్వారా రూ.1700 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. జీసీసీలలో 20 శాతం ఆతిథ్యం ఇస్తూ హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా మారింది. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ కొనసాగుతోంది. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోందని అన్నారు. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బృందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం' అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. తొలుత గవర్నర్ అసెంబ్లీకి చేరుకోగానే సిఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లు స్వాగతం పలికారు. అయితే శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభలో నిలబడి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు . బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.తొలుత గవర్నర్ అసెంబ్లీకి చేరుకోగానే సిఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లు స్వాగతం పలికారు. అయితే శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభలో నిలబడి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు . బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

# ఒక మనిషి త్యాగం ..ఒక జాతి గౌరవం

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' అని మంత్రి సంబోధించారు. 'ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం. ఒక మనిషి మరణం ఒక రాష్ట్రం' అని అమరజీవి త్యాగాన్ని స్మరించుకున్నారు. 'అమరజీవి... చిరంజీవి' అని పేర్కొన్నారు. ఈ విగ్రహానికి 'ఏపీ ఆత్మగౌరవం స్టాట్యూ ఆఫ్ సాక్రి÷ఫ్ల÷స్' అనే పేరు పెట్టాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు. యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను కలిసి హామీ ఇచ్చానని.. 'అమరావతిలోనే పొట్టి శ్రీరాములు విగ్రహం పెడతామని చెప్పి.. చేసి చూపించాం' అని మంత్రి గుర్తుచేశారు. ఒక రోజు ఉపవాసం చేయాలంటే ఇబ్బంది పడతామని... కానీ తెలుగు ప్రజల కోసం, జాతి కోసం పొట్టి శ్రీరాములు దీక్ష చేశారన్నారు. ఈ చరిత్రను భావితరాలు గుర్తుపెట్టుకునే విధంగా ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేశామని వెల్లడించారు. అనుకున్న సమయానికి విగ్రహం సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. ఆర్యవైశ్య సోదరులను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం క్యాబినెట్‌లో చెప్పానని లోకేశ్ పేర్కొన్నారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం అమరజీవి కృషి చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే యువగళం పాదయాత్ర చేశానని చెప్పుకొచ్చారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం మొదటి అడుగు ఆయనే వేశారన్నారు. పొట్టి శ్రీరాములు పేరుతో ఒక కాయిన్ రిలీజ్ చేయాలని కోరానని.. కేంద్రంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఓ చరిత్ర

మొదటిపేజీ తరువాయి

పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తుళ్లూరు సమీపంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పొట్టి శ్రీరాములు అందరివాడని భావించి.. ప్రతి ఒక్కరూ ఈ విగ్రహావిష్కరణ కోసం కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి పూర్తయితే ఈ విగ్రహం మరింత అద్భుతంగా కనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. స్ఫూర్తికి మారు పేరు ఆర్యవైశ్య సంఘమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో పొట్టి శ్రీరాములు పనిచేశారని తెలిపారు. అలాగే అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారని చెప్పారు. ఇక రాజధాని అమరావతి నిర్మాణంలో ఎంతోమంది రైతుల త్యాగం ఉందన్నారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారీ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించారని వివరించారు. రాజధాని లేని రాష్ట్రంలో వైసీపీ.. మూడు ముక్కలాట ఆడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని గత పాలకులు స్మశానం అని అవహేళన చేశారని తెలిపారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. 6 నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారని వివరించారు. రెండో దశ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ వినియోగించారని సీఎం చంద్రబాబు చెప్పారు. గత ప్రభుత్వం పాలనతో బ్రాండ్ దెబ్బతిన్నదని.. తెలుగు జాతి ఇబ్బంది పడిందని గుర్తించి తాను, పవన్ కళ్యాణ్ ఇద్దరం కలసి నిలబడి.. బీజేపీతో కలిసి కూటమిగా జత కట్టామని వివరించారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అమరావతిని మూడు ఏళ్లలో ఒక స్థాయికి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో ఖర్చు ప్రభుత్వం డబ్బు కాదని.. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్ అని ఏపీ సీఎం వివరించారు. అమరావతి వల్ల సంక్షేమం సక్రమంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మొన్నటి వరకూ ఆర్య వైశ్యులు వ్యాపారాలు చేసుకోవాలన్నా భయపడుతూ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రూ. 10 సంపాదిస్తే అందులో రూ.2 దానం చేసేది ఆర్య వైశ్య కులమని తెలిపారు. ఆర్య వైశ్యులను అనేక విధాలుగా పిలుస్తారని.. అందరిని అదే పేరుతో పిలచేలా త్వరలోనే జీవో జారీ చేస్తామని ప్రకటించారు. పొట్టి శ్రీరాములకు నిజమైన నివాళి ఇవ్వడమంటే.. ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమేనని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రూ. 10 సంపాదిస్తే అందులో రూ.2 దానం చేసేది ఆర్య వైశ్య కులమని తెలిపారు. ఆర్య వైశ్యులను అనేక విధాలుగా పిలుస్తారని.. అందరిని అదే పేరుతో పిలచేలా త్వరలోనే జీవో జారీ చేస్తామని ప్రకటించారు. పొట్టి శ్రీరాములకు నిజమైన నివాళి ఇవ్వడమంటే.. ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమేనని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# క్యూర్ పరిధిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో నివసించే పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా స్థలాలను గుర్తించాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని దీనికి తగ్గట్టుగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి క్యూర్ ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూం ఇళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు, అలాగే డబుల్ బెడ్ రూం ఇళ్లకు పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక ఉండాలని ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు తలోగ్గవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు పొంది వాటిలో నివసించకుండా అ÷-దదెకు ఇస్తున్నవారికి, ఏళ్ల తరబడి తాళాలు వేసి ఖాళీగా ఉంచుతున్నవారికి నోటీసులు జారీ చేయాలని , నోటీసులకు స్పందించని వారి ఇళ్లను రద్దు చేసి అర్హులైన పేదలకు కేటాయించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, ఎంతమంది స్పందించారు అక్కడ నివాసం ఉండకపోవడానికి వారు చెప్పిన కారణాలపై ఆరా తీశారు. 2 బిహెచ్‌కే, జెఎన్ ఆర్.ఎమ్ తదితర పథకాల్లో ఇళ్లు పొంది నివాసం ఉండని ఇళ్లను మే 1వ తేదీ నుంచి పరిశీలించాలని అటువంటి వారికి నోటీసులు ఇచ్చి, స్పందించని పక్షంలో కేటాయింపులను రద్దు చేయాలని స్పష్టం చేశారు. నోటీసులపై స్పందించిన లబ్దిదారుల నుంచి బాండు పేపరుపై తాము ఇక్కడే నివాసం ఉంటామని లేదంటే రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి అప్పగిస్తూ వారి నుంచి హామీ పొందాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు ఆమోదం తెలిపేలా అండర్ టేకింగ్ తీసుకోవాలని సూచించారు. నాలుగు జిల్లాల పరిధిలోగల కాలనీల్లో ముఖ్యంగా విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజ్ వంటి కనీస వసతులను తప్పని సరిగా కల్పించాలని, ఈ విషయంలో జిహెచ్ ఎంసీ సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 22వేల ఇళ్లకు విద్యుత్ మీటర్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం టవర్లు మొత్తం పూర్తయ్యేవరకూ ఆగకుండా పూర్తయిన వాటిని ఎప్పటికప్పుడు లబ్దిదారులకు కేటాయించాలన్నారు. అదేవిధంగా వివిధ కాలనీల్లో ఉన్న వాణిజ్య సముదాయాలను అ÷-దదె ప్రాతిపదకన గాకుండా వేలం పద్దతిలో వాటిని విక్రయించాలని ఆ విధంగా వచ్చిన డబ్బును అక్కడి సొసైటీ, ప్రభుత్వం పేరిట జాయింట్ అకౌంట్ పేరిట వేయాలన్నారు. అంతేగాక ప్రజా ప్రయోజన కార్యాలయాల కోసం కూడా కొన్నింటిని కేటాయించాలని తెలిపారు. ఈ విషయంలో సహకార శాఖ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, ఎండీ, వీపీ గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వానికి అప్పగిస్తూ వారి నుంచి హామీ పొందాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు ఆమోదం తెలిపేలా అండర్ టేకింగ్ తీసుకోవాలని సూచించారు. నాలుగు జిల్లాల పరిధిలోగల కాలనీల్లో ముఖ్యంగా విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజ్ వంటి కనీస వసతులను తప్పని సరిగా కల్పించాలని, ఈ విషయంలో జిహెచ్ ఎంసీ సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 22వేల ఇళ్లకు విద్యుత్ మీటర్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం టవర్లు మొత్తం పూర్తయ్యేవరకూ ఆగకుండా పూర్తయిన వాటిని ఎప్పటికప్పుడు లబ్దిదారులకు కేటాయించాలన్నారు. అదేవిధంగా వివిధ కాలనీల్లో ఉన్న వాణిజ్య సముదాయాలను అ÷-దదె ప్రాతిపదకన గాకుండా వేలం పద్దతిలో వాటిని విక్రయించాలని ఆ విధంగా వచ్చిన డబ్బును అక్కడి సొసైటీ, ప్రభుత్వం పేరిట జాయింట్ అకౌంట్ పేరిట వేయాలన్నారు. అంతేగాక ప్రజా ప్రయోజన కార్యాలయాల కోసం కూడా కొన్నింటిని కేటాయించాలని తెలిపారు. ఈ విషయంలో సహకార శాఖ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, ఎండీ, వీపీ గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. శాసనసభ సమావేశాలకు ముందు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించామని తెలిపారు. అమరవీరుల స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ, వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. రెండున్నరేళ్లవుతున్నా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. ఆనాడు గవర్నర్‌తో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పించారని తెలిపారు. పంటల వేసే నాటికి కేసీఆర్ రైతుబంధు నిధులు వేసేవారని కేటీఆర్ గుర్తుచేశారు. రాహుల్ బంధు కాదు.. రైతుబంధు వేయాలని కోరారు. రైతులకు వెన్నుపోటు.. రాహుల్‌కు వెయ్యి కోట్లా అని నిలదీస్తామని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల ఊసే లేదని.. రైతుబంధుకు దిక్కే లేదని విమర్శించారు. వృద్ధులు పింఛన్లు, రైతులు, రైతు కూలీలు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌లో ఉత్త క్యాలెండర్ తప్ప జాబ్‌లు కనిపించడం లేదని అన్నారు. ఇలా అన్ని వర్గాలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. ఆరు గ్యారంటీలకు రేవంత్ సర్కార్ మంగళం పడిందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు.

# తెలంగాణ నీటి హక్కుల్ని ఏపీ కాలరాస్తుంది: హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డిని ఏపీ ప్రభుత్వం తమ ఏజెంట్ గా భావిస్తోందని.. రేవంత్ రెడ్డి చర్యలతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు హరీశ్ రావు.

గోదావరి నల్లమల సాగర్ పై వ్యతిరేకంగా గవర్నర్ ప్రసంగంలో ఎందుకు ప్రభుత్వం చెప్పలేదని ప్రశ్నించారు హరీశ్. ఏపీ గవర్నర్ ప్రసంగంలో నల్లమల సాగర్ కు అనుకూలంగా ఏపీ ప్రభుత్వం పెట్టిందన్నారు. గోదావరిలో ఏడు ప్రాజెక్టులకు 400 టీఎంసీల నీళ్లకు అనుమతులు బీఆర్ఎస్ తీసుకొచ్చిందన్నారు. కాళేశ్వరంను చంద్రబాబు అనేక సార్లు అడ్డుకున్నారని చెప్పారు. ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని చంద్రబాబు ఉత్తరాలు రాశారని అన్నారు. క్రిష్ణా,గోదావరి నదీ జలాలపై చర్చకు తాము చర్చకు సిద్ధమన్నారు హరీశ్.గోదావరిలో తెలంగాణకు 968 టీఎంసీలు,ఏపీకి 531 టీఎంసీలు వచ్చాయన్నారు హరీశ్. కేసీఆర్ సీఎం అయ్యాక గోదావరిపై ప్రాజెక్టులు స్టార్ట్ చేశారని చెప్పారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్టంలో కాంగ్రెస్ నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం చేస్తోందన్నారు. రాష్ట్టంలో బడే భాయ్ చోటే భాయ్ బంధం నడుస్తోందని ఆరోపించారు హరీశ్. బీజేపీ,కాంగ్రెస్ పార్టీలది అవిభక్త బంధమని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో సీట్లు పంచుకున్నారని ఆరోపించారు.

## తరుగు నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి మండిపల్లి




**కదిలించే వార్త, మార్చి 16 :** సోమవారం రోజు మధ్యాహ్నం మున్సిపాలిటీ పరిధిలోని మాసాపేట నందుగల టిడిపి నాయకుడు తరుగు నాగరాజా ఇటీవల ఆకస్మికంగా మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి ఇంటి దగ్గరికి వెళ్లి వారి కుటుంబ సభ్యులును పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ ప్రసాద్ రెడ్డి .. ఈ కార్యక్రమంలో ఏపీ ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డెయ్య యాదవ్ మరియు మాజీ డిసిసిబి డైరెక్టర్ పోల్ రెడ్డి సుబ్బారెడ్డి, బడుగు వాసు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా సుంకర ఆధ్వర్యంలో రేగంటి పుట్టినరోజు వేడుకలు.




**- అన్నీ తానై పేదలకు అన్నదానం.**

**- ప్రాణపదంగా పార్టీ కార్యక్రమాలు చేపడుతున్న సుంకర ఆంజనేయులు.**

**కదిలించే వార్త, మార్చి 16 :**

ద్వారకాతిరుమల మండలం జి కొత్తపల్లి గ్రామంలో సొసైటీ అధ్యక్షులు రేగంటి రాంబాబు జన్మదిన వేడుకలు ఘనంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజా బంధువు సుంకర ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం ఎంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోపాలపురం నియోజకవర్గ మార్కెట్ యార్డ్ చైర్మన్ యుద్ధనపుడి బ్రహ్మారాజు పాల్గొని వేధ మంత్రోచ్చారణల మధ్య బారీ కేక్ కట్ చేయించి ప్రత్యేక జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిపించారు.

అనంతరం ప్రజా బంధువుగా ఉపాధి హామీ కూలీలకు సుంకర ఆంజనేయులు ఫలహారం, స్వీట్స్ పంపిణీ చేశారు. విచ్చేసిన అతిధులకు ప్రత్యేక బహుమతులు ఆంజనేయులు చేతుల మీదగా అందించారు.

రేగంటి జన్మదిన వేడుకలకు సుంకర ఆంజనేయులు అన్ని తానై ఆధ్యంతాలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పలువురిని పార్టీలో ఆహ్వానించారు. దీంతో కూటమి ప్రభుత్వం మరింత పుంజుకుంటోందన్నారు. పార్టీ కార్యక్రమాలను తన ప్రాణప్రదంగా జరిపిస్తూ పార్టీ శ్రేయస్సు కోసం నిరంతరం సుంకర ఆంజనేయులు కృషి చేస్తుండటంతో శాలువా కప్పి సత్కరించిన కూటమి నాయకులు, పలువురునేతలుసుంకరఆంజనేయులు అభినందించారు.

**ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ...**

భవిష్యత్తులో పార్టీని మరింత అభివృద్ధి చేస్తానని తన ప్రాణం ఉన్నంత వరకు పేదల సేవలో కొనసాగుతానని ధీమా వ్యక్తం చేశారు. ఏఎం సి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మారాజు చేతుల మీదుగా రైతులకు ఉపయోగకరమైన షాపును సుంకర ఆంజనేయులు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కూటమి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో ఆర్ టి ఏ అధికారులపై 'రిపోర్టర్' అని చెప్పి బ్లాక్ మెయిల్



**కదిలించే వార్త, మార్చి 16 :** విధి నిర్వహణలో ఉన్న రవాణా శాఖ అధికారులను ఓ యువకుడు రిపోర్టర్ పేరుతో బెదిరించిన ఘటన సోమవారం పట్టణంలో కలకలం రేపింది. డీటీవో అశోక్ ప్రతాప్ రావు, ఎంవీఐలు దినేష్ చంద్ర, శివలింగయ్య, శ్రీహరిలు కలిసి నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికులను బెంగళూరుకు తరలిస్తున్న 'బాబ్లా' కార్లను తనిఖీ చేసి నిలిపివేశారు.

ఈ క్రమంలో అక్కడకు వచ్చిన ఓ యువకుడు తాను జిల్లా రిపోర్టర్ అని చెప్పుకుంటూ అధికారులపై రుబాబు చేశాడు. అధికారులనే వీడియో తీస్తూ, "కేసు వేసుకోండి.. మేము చూసుకుంటాం" అని బ్లాక్ మెయిల్ చేస్తూ విధులకు ఆటంకం కలిగించాడు. మీడియా పేరుతో అక్రమ రవాణాకు మద్దతుగా నిలుస్తూ అధికారులనే భయపెట్టేలా ప్రవర్తించిన ఆ యువకుడి తీరుపై రవాణా శాఖ అధికారులు విస్మయం వ్యక్తం చేశారు.

## ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న లంకా సత్యనారాయణ.



**కదిలించే వార్త, మార్చి 16 :**

ద్వారక తిరుమల మండలం తిమ్మాపురంలో ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందు ఆదివారం రాత్రి ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ,ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ , ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు సందర్భంగా వారు మాట్లాడుతూ...ముస్లిం సోదరిమణులు పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం పవిత్ర గ్రంథం ఖురాన్ నిబంధనలకు అనుగుణం ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షలు చేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు

.సర్వ మతాల సమ్మేళనం ఈ భారతదేశంమన్నారు . ఇలాంటి మంచి కార్యక్రమం చేయటం ద్వారా గ్రామ ప్రజలు అందరూ కలిసిమెలిసి ఉన్నారు అనడానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో

మాజీ ఎంపీపీ, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి యేపూరి దాలయ్య ,గ్రామ ఎంపీటీసీ సభ్యులు కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్ రావు , గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు ,

,ఏలూరు జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, షేక్ బాబు కాలీషా, స్థానిక ముస్లిం పెద్దలు షేక్ ఇమామ్ ,షేక్ పెంట్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## బుధవారం కిత్తలోవ,రావణపల్లి గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరం.




**కదిలించే వార్త, మార్చి 16 :** అల్లూరి జిల్లా, చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కొయ్యూరు మండలం కితలోవ మరియు రావణపల్లి పరిసర గ్రామాల రైతుల కోసం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ శిబిరం రేపు అనగా బుధవారం ఉదయం 7 గంటల నుంచి నిర్వహించబడనుందనీ చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కిల్లో ఊర్మిళ దేవి,మార్కెట్ కమిటీ సెక్రటరీ సమరెడ్డి జగ్గన్న తెలియజేసారు. ఈ శిబిరంలో పశుసంవర్ధక శాఖ వైద్యులు పాల్గొని పాడి పశువులు, ఆవులు, మేకలు, గొర్రెలు, కోళ్లకు సంబంధించిన వివిధ ఆరోగ్య సమస్యలను పరిశీలించి అవసరమైన చికిత్స, మందులు, ఇంజెక్షన్లు మరియు వ్యాక్సిన్లు ఉచితంగా అందజేయనున్నారు.

కావున కితలోవ, రావణపల్లి మరియు పరిసర గ్రామాల రైతులు ఈ ఉచిత పశువైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. కిల్లో ఊర్మిళ దేవి,మార్కెట్ కమిటీ సెక్రటరీ సమరెడ్డి జగ్గన్న తెలియజేసారు. ఈ శిబిరంలో పశుసంవర్ధక శాఖ వైద్యులు పాల్గొని పాడి పశువులు, ఆవులు, మేకలు, గొర్రెలు, కోళ్లకు సంబంధించిన వివిధ ఆరోగ్య సమస్యలను పరిశీలించి అవసరమైన చికిత్స, మందులు, ఇంజెక్షన్లు మరియు వ్యాక్సిన్లు ఉచితంగా అందజేయనున్నారు.

కావున కితలోవ, రావణపల్లి మరియు పరిసర గ్రామాల రైతులు ఈ ఉచిత పశువైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. వ్యాక్సిన్లు ఉచితంగా అందజేయనున్నారు.

కావున కితలోవ, రావణపల్లి మరియు పరిసర గ్రామాల రైతులు ఈ ఉచిత పశువైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## విసిగిపోయిన తల్లిదండ్రులు సోషియల్ మీడియాలో మంత్రీ నారా లోకేష్ కు ప్రత్యేకంగా మొరపెట్టుకుంటు వీడియో విడుదల.

### పోలీసులు స్పందించడం లేదు ... మా బిడ్డ ఆచూకీ తెలపండి.



**కదిలించే వార్త, మార్చి 16 :** చదువుకోవడానికి కాలేజీకి వెళ్లిన తమ బిడ్డ నాలుగు రోజులుగా కనపడ్డం లేదని,ఆచూకీ తెలిస్తే చెప్పాలని తంబళ్లపల్లెకు చెందిన లక్ష్మీదేవి కోరారు.

జస్వంత్ రెడ్డిని తిరుపతి సమీపంలోని అగ్రహారం గీతమ్స్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు.

ఈనెల 11న రాత్రి జస్వంత్ కళాశాల హాస్టల్ నుంచి వెళ్లిపోయాడని యాజమాన్యం తమకు తెలియజేశారు అన్నారు.

12న తిరుపతి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశామని,4 రోజులవుతున్నా స్పందించడం లేదన్నారు.

## రైతన్నా! మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి




**కదిలించే వార్త, మార్చి 16 :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం, నల్లగుట్టపల్లి బీసీ కాలనీలో నిర్వహించిన "రైతన్నా! మీకోసం" కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతుల సంక్షేమం మరియు వ్యవసాయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకునిప్రభుత్వంఅమలుచేస్తున్నపంచసూత్రాలపై రైతులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా మంత్రి గ్రామంలో ఇంటింటికి తిరిగి రైతులను కలిసి అన్నదాత సుఖీభవ పథకం కింద అందుతున్న నిధుల గురించి ఆరా తీశారు.

రైతులకుప్రభుత్వంఅందిస్తున్నపథకాలప్రయోజనాలు పూర్తిగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ప్రకృతి పరిస్థితులు ఎలా ఉన్నా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని మంత్రి తెలిపారు

రైతుల ఆదాయం పెంచేందుకు మరియు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు మరియుపార్టీనాయకులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర సృష్టికర్త పొట్టి శ్రీరాములు గారి త్యాగం చిరస్మరణీయం

## అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ..



**కదిలించే వార్త, మార్చి 16 :** మదనపల్లి, మార్చి 16:

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రతి తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు కొనియాడారు. సోమవారం మదనపల్లి డిఎస్పీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ**

"ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు పొట్టి శ్రీరాములు . ఆయన చేసిన ప్రాణత్యాగ ఫలితమే నేటి ఆంధ్ర రాష్ట్రం."గాంధీజీ బోధించిన అహింసా మార్గంలో నడుస్తూ.. సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని జైలు శిక్ష అనుభవించిన గొప్ప దేశభక్తుడని పేర్కొన్నారు.

నేటి తరం యువత మరియు పోలీస్ సిబ్బంది ఆయన ఆశయాలను, నిబద్ధతను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీఎం.వెంకటాద్రి , ఏఆర్ డిఎస్పీ శ్రీ డి.ఏడుకొండల రెడ్డి , ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని అమరజీవికి పుష్పాంజలి ఘటించారు.

## నూతనంగా ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి మండిపల్లి

### రాయచోటి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తాం





**కదిలించే వార్త, మార్చి 16 :** రామాపురం మండలంలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యాలయం ప్రజలకు చేరువగా ఉండే ప్రజా సేవా కేంద్రంగా పనిచేస్తుందని తెలిపారు ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో ఈ కార్యాలయం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, యువజన శక్తి బలోపేతం, పార్టీ కార్యకర్తల సమన్వయం కోసం ఈ కార్యాలయం ఒక వేదికగా నిలుస్తుందని ఆయన అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు రాయచోటి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఇప్పటికే త్రాగునీరు కొరత దాదాపు, చాలావరకు బోర్లు వేసి పల్లె ప్రజలకు దాహార్తి తీర్చామని తెలియజేశారు, ప్రతి పల్లెకు నాణ్యమైన రోడ్లు నిర్మిస్తామని ఆయన తెలిపారు నన్ను గెలిపించిన ఈ నియోజకవర్గ ప్రజలందరికీ రుణపడి ఉంటాను అని పేర్కొన్నారు ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 20 సంవత్సరాల తర్వాత ఇక్కడ గెలిచిందని ఇక్కడ తెలుగుదేశం అభ్యర్థికి పులివెందుల ముఖ్యమంత్రి అభ్యర్థి మధ్య పోటీ ఉంటుందని ఆయన తెలిపారు ఇక్కడ వైసిపి అభ్యర్థిని చూసి ఎవరు ఓట్లు వేయరని ముఖ్యమంత్రి అభ్యర్థి జగన్ రెడ్డిని చూసి ఈ ప్రాంత ప్రజలు ఓట్లు వేస్తారని తెలిపాడు కార్యకర్తలు అధర్య పడవద్దని ఇంకా టైం ఉందని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చాడు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారక నాదరెడ్డి,మండల అధ్యక్షుడు సురేంద్ర నాథ్ రెడ్డి, భవనం వెంకటరామిరెడ్డి, మద్దిరేవుల రమేష్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనమల మదన్మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి సేపినాయక్, చెన్న కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, ఉమాపతి రెడ్డి, రెడ్డెయ్య యాదవ్, అనంతపురం గంగమ్మ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, పాపయ్య, సురేంద్ర నాథ్ రెడ్డి, వెంకటరమణ, సురేందర్ రాజు, రమ్య రాయల్,

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,

అభిమానులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అనంతరం మంత్రి స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి హామీ ఇచ్చారు. అభిమానులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అనంతరం మంత్రి స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి హామీ ఇచ్చారు

## టీటీడీ ఉచిత అన్న ప్రసాద వితరణ కేంద్రాన్ని ప్రారంభించిన టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు




**కదిలించే వార్త, మార్చి 16 :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బి.ఆర్. నాయుడు ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామ స్వామి ఆలయ ప్రాంగణంలో 'ఉచిత అన్న ప్రసాద వితరణ కేంద్రం'ను సోమవారం ఘనంగా ఆవిష్కరించారు.

శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాలు (మార్చి 27 నుంచి ఏప్రిల్ 5 వరకు) పురస్కరించుకుని భక్తులకు రుచికరమైన అన్న ప్రసాదం పంపిణీ చేస్తారు.

ఈఅన్న ప్రసాద కేంద్రం ఆలయానికి వచ్చే భక్తులకు ఎల్లవేళలా ఉంటుందని వారు వెల్లడించారు.

రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి చమ్మర్తి జగన్మోహన రాజు, కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జెఈఓలు వి.వీర బ్రహ్మం, సి.వి.ఎస్ఓ మురళీ కృష్ణ, షాప్ చైర్మన్ రవి నాయుడు, ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌లతో పాటు టీటీడీ చైర్మన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవం తర్వాత అందరూ భక్తులతో కలిసి భోజనం చేసి ఆనందించారు.

రాజంపేట సబ్‌కలెక్టర్ భావన, ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్‌హెగ్డే,టీటీడీ,జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

ప్రాంగణంలో 'ఉచిత అన్న ప్రసాద వితరణ కేంద్రం'ను సోమవారం ఘనంగా ఆవిష్కరించారు.

శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాలు (మార్చి 27 నుంచి ఏప్రిల్ 5 వరకు) పురస్కరించుకుని భక్తులకు రుచికరమైన అన్న ప్రసాదం పంపిణీ చేస్తారు.

ఈఅన్న ప్రసాద కేంద్రం ఆలయానికి వచ్చే భక్తులకు ఎల్లవేళలా ఉంటుందని వారు వెల్లడించారు.

రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి చమ్మర్తి జగన్మోహన రాజు, కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జెఈఓలు వి.వీర బ్రహ్మం, సి.వి.ఎస్ఓ మురళీ కృష్ణ, షాప్ చైర్మన్ రవి నాయుడు, ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌లతో పాటు టీటీడీ చైర్మన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవం తర్వాత అందరూ భక్తులతో కలిసి భోజనం చేసి ఆనందించారు.

రాజంపేట సబ్‌కలెక్టర్ భావన, ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్‌హెగ్డే,టీటీడీ,జిల్లాఅధికారులు పాల్గొన్నారు. అందరూ భక్తులతో కలిసి భోజనం చేసి ఆనందించారు.

రాజంపేట సబ్‌కలెక్టర్ భావన, ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్‌హెగ్డే,టీటీడీ,జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

## పాల్వంచలో కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం





**- ముఖ్య అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు.**

**- పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు.**

**కదిలించే వార్త, మార్చి 16 :**

పాల్వంచ మండలంలోని శ్రీనివాస గిరి పై శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు.
అర్చకుల వేదమంత్రాల నడుమ, గుట్ట ప్రాంగణమంతా వెంకటేశ్వరుని నామంతో మారుమ్రోగింది . కళ్యాణాన్ని తిలకించడానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంత్రులు పొంగులేటి
శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరావు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు .

**ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ**

వెంకటేశ్వరుని దయతో రాష్ట్రమంతా, సిరిసంపదలతో, పాడిపంటలతో , కళకళలాడుతూ ఉండాలని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఇందిరమ్మ రాజ్యంలో, ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ,కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యాచరణ

**- పారిశుధ్యంపైనేప్రత్యేక ద్రుష్టి సారించారు.**

**- ఎక్కడ విదుల్లోకాని రోడ్డు పై చెత్త, మురికి కాలువల్లో వార్డు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి...**

**- బిబిమున్సిపల్ కౌన్సిలర్ బర్రె పూజిత - జహంగీర్**



**కదిలించే వార్త, మార్చి 16 :**

మున్సిపల్ మాజీ ఛైర్మెన్ సతీమణి బర్రె పూజిత-జహంగీర్ తాను గెలిచిన నాటి నుంచి 23 వ వార్డు లో పారిశుధ్యంపైనేప్రత్యేక ద్రుష్టి సారించారు.ఎక్కడ విదుల్లోకాని రోడ్డు పై చెత్త, మురికి కాలువల్లో పేరుకు పోయిన మురికి నీరు ను చూసి చలించి పోయారు.
సారించారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం చేపట్టగా 23వ వార్డులో దగ్గర ఉండి కాలువల్లో 15 ఏళ్ల క్రితం పేరుకు పోయిన మురికి నీరు చెత్త ను మున్సిపల్ సిబ్బంది తోక్లీన్ చేయించారు. అంతే కాదు వార్డు లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగింపజేసి అంతా క్లీన్చేయించి పారిశుద్ధంపై తనకున్న ఆసక్తి ని చాటిచెప్పారు. వార్డులో తన భర్త మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కీ ఉన్న అనుభవంతో 23వ వార్డులో పారిశుధ్యం పై పెట్టిన దృష్టి పై వార్డు ప్రజలు జై జై లు కొడుతున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గోపి బాబు, బర్రె క్రాంతి, కడారి అనిల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా దోసపాడు ఛానల్ పూడికతీత పనులు



**కదిలించే వార్త, మార్చి 16 :**

గుడివాడ నియోజకవర్గంలోని నందివాడ మండలంలో మేజర్ ఛానల్ అయిన దోసపాడు కాలువ పూడికతీత పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ కాలువ ద్వారా మండలంలోని 20 గ్రామాలకు త్రాగునీరుతోపాటు సాగునీరు అందుతుంది. ఇటీవల కాలంలో కాలువ పూడికతీత సమస్య ఎదుర్కొంటుంది. మేజర్ కాలువైన పూడుకు పోవడం వలన చిన్నపాటి బోధిగా మారి నీరు సక్రమంగా ప్రవహించక దిగువ గ్రామాలకు నీరు సక్రమంగా ప్రవహించక మండలవాసులు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
సమస్యను మండలవాసులు స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దృష్టికి తీసుకు వెళ్లడంతో సాగునీటి సంఘాల ద్వారా కాలువ పూడిక తీర్థ పనులకు నిధులు కేటాయించారు. వారం రోజులుగా డిసి చైర్మన్ బొమ్మన భోజన ఏసుబాబు డిసి ఉపాధ్యక్షులు నంబూరి రాకేష్ పర్యవేక్షణ లో కాలువ పూడిక తీత పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి నాలుగు పుక్లైన్లు ఏర్పాటు చేసి కాలువ పూడిక తీయడంతో పాటు కాలువ కరకట్టపై మ్యాటవేసిన ముల్లకంచెను తొలగించే పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. దశాబ్దాల కాలంగా కాలువ పూడిక తీత పనులను గత ప్రభుత్వాల హయాంలో ఎవరు పట్టించుకోలేదని ఎమ్మెల్యే రాము చొరవతో పూడికతీత పనులు చేపట్టడం పట్ల రైతులు మండల వాసులు ఎమ్మెల్యే రాము డి సి చైర్మన్ ఏసుబాబు వైస్ చైర్మన్ రాకేష్ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## బండపల్లె గ్రామం బైనేని హరిజనవాడలో ఆలయ నిర్మాణపనులను పరిశీలించిన శ్రీకాంత్ రెడ్డి





**కదిలించే వార్త, మార్చి 16 :**

రామాపురంమండలం బండపల్లె గ్రామం బైనేని హరిజనవాడలో నిర్మాణ దశలో ఉన్న శ్రీరామాలయాన్ని సోమవారం స్థానిక ప్రజలతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వ హయాంలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.10 లక్షల నిధులను ఆయన మంజూరు చేయించారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఆలయం ఇది పల్లె ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.
బైనేని హరిజన వాడ వాసులతో శ్రీకాంత్ రెడ్డి ఆత్మీయ, ప్రేమానురాగాలుతోమమేకమై,వారినిపేరుపేరునాపలకరించారు.ఈ సందర్భంగా స్థానిక దళితులు మాట్లాడుతూ గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం తమ అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిందని గుర్తుచేశారు. బైనేని హరిజన వాడలో రామాలయం నిర్మాణానికిరూ 10 లక్షల నిధులు మంజూరు చేయించడం పట్ల శ్రీకాంత్ రెడ్డి కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
బండపల్లె గ్రామం దిగువ హరిజనవాడకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి దళితులు ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరిని ఆయన పేరుపేరునా పలకరిస్తూ, వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ మమేకమయ్యారు. ఇది పల్లె ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.

బైనేని హరిజన వాడ వాసులతో శ్రీకాంత్ రెడ్డి ఆత్మీయ, ప్రేమానురాగాలుతోమమేకమై,వారినిపేరుపేరునాపలకరించారు.ఈ సందర్భంగా స్థానిక దళితులు మాట్లాడుతూ గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం తమ అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిందని గుర్తుచేశారు. బైనేని హరిజన వాడలో రామాలయం నిర్మాణానికిరూ 10 లక్షల నిధులు మంజూరు చేయించడం పట్ల శ్రీకాంత్ రెడ్డి కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
బండపల్లె గ్రామం దిగువ హరిజనవాడకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి దళితులు ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరిని ఆయన పేరుపేరునా పలకరిస్తూ, వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ మమేకమయ్యారు.


## లాభసాటి వ్యవసాయమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.
## గొల్లపూడిలో 'రైతన్నా మీకోసం'






**కదిలించే వార్త, మార్చి 16 :**

లాభసాటి వ్యవసాయమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా డీప్ టెక్నాలజీ, ఏఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, మరియు మత్స్య శాఖల మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు గారు, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గారు పేర్కొన్నారు.
విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు గారు, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ఘనస్వాగతం పలికారు. రైతు ఇళ్లకు వెళ్లి, వారితో మమేకమై వ్యవసాయం, సాగు పద్ధతులు, గిట్టుబాటు ధర గురించి వాకబు చేశారు. 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' కరపత్రాలు అందజేశారు. నీటి భద్రత, పంటల ప్రణాళిక, ఆధునిక సాంకేతికత, ఫుడ్ ప్రాసెసింగ్, మరియు మార్కెటింగ్ అంశాలపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఏటా రైతు కుటుంబానికి రూ.20 వేల చొప్పు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద నిధులు అందిస్తున్నట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గంలో దాదాపు 30వేల మంది రైతులకు 2025-26 ఏడాదికి రూ.56.62 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతుందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థికంగా సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతును రాజుగా నిలబెట్టాలనే సంకల్పంతో 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు గారు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. యువత వ్యవసాయంపై మక్కువ చూపాలంటే వ్యవసాయం లాభదాయక వృత్తిగా మారాలన్నారు. డ్రోన్ టెక్నాలజీ, వ్యవసాయ యాంత్రీకరణ, సేంద్రియ వ్యవసాయంతో పాటు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. స్వర్ణాంధ్ర 2047 సాధన కోసం ప్రభుత్వం రూపొందించిన పది సూత్రాల్లో ఫార్మర్ అగ్రిటెక్ కీలకమైనదన్నారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు





**కదిలించే వార్త, మార్చి 16 :**

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు మహోన్నతమైన వ్యక్తి అని గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు కొనియాడారు. సోమవారం పొట్టిశ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని గన్నవరం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి యార్లగడ్డ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించిన 58 అడుగుల పొట్టిశ్రీరాములు భారీ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని అధికారులు స్థానిక నాయకులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ, రాజధాని అమరావతిలో ఇంతటి భారీ విగ్రహాన్ని ప్రతిష్టించడం ఆ మహానుభావుడికి దక్కిన నిజమైన గౌరవమని అన్నారు. బాలగంగాధర్ తిలక్, గోపాలకృష్ణ గోఖలే వంటి జాతీయ నాయకులు మాతృభాషలో విద్యాబోధన ఆవశ్యకతను గుర్తించారని, అదే స్ఫూర్తితో ఆంధ్రరాష్ట్ర సాధన కోసం కృష్ణా జిల్లాకు చెందిన భోగరాజు పట్టాభి సీతారామయ్య, ముట్నూరి కృష్ణారావు, నందమూరులో జన్మించిన కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ వంటి ఎందరో మేధావులు కృషి చేశారని గుర్తు చేశారు. 1906లోనే మచిలీపట్నం వేదికగా భాషా ప్రయుక్త రాష్ట్రాల డిమాండ్‌ను పట్టాభి సీతారామయ్య తెరపైకి తెచ్చారని గుర్తు చేశారు. ఎన్ని ఉద్యమాలు చేసినా ప్రాణత్యాగం చేస్తే తప్ప లక్ష్యం సిద్ధించదని భావించిన పొట్టి శ్రీరాములు, 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన బలిదానంతో తెలుగు రాష్ట్రం ఏర్పడటానికి కారణమయ్యారని చెప్పారు. ఆయన త్యాగం కేవలం ఆంధ్ర రాష్ట్రానికే పరిమితం కాదని, నేడు దేశవ్యాప్తంగా భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడటానికి ఆయనే ఆద్యుడని కొనియాడారు. ఈ విగ్రహ ఏర్పాటుకు చొరవ చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. అమెరికాలోని 'స్టాచూ ఆఫ్ లిబర్టీ' తరహాలో దీనికి స్టాచూ ఆఫ్ సాక్రిఫైస్ అని పేరు పెట్టిన మంత్రి లోకేష్ ను అభినందించారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తెలుగు జాతి మొత్తం ఆయనను గౌరవించుకున్నట్లవుతుందని సూచించారు. అనంతరం ప్రజా దర్బార్ లో ప్రజల నుండి వచ్చిన పిర్యాదుల పరిష్కారాలపై అన్ని శాఖల ల అధికారులతో ఎమ్మెల్యే యార్లగడ్డ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు మొత్తం 7,900 ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడంతో గన్నవరం నియోజకవర్గం రాష్ట్రంలో ప్రస్తుతం రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. ఇంకా మిగిలి ఉన్న 10 శాతం పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ఎలాంటి అలసత్వం వహించినా సహించబోమని, ప్రజలకు వేగంగా సేవలు అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధియే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి షాహిద్ బాబు, అన్ని శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధియే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి షాహిద్ బాబు, అన్ని శాఖల

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం:
## 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు




**కదిలించే వార్త, మార్చి 16 :**

రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని ఏపీ ప్రభుత్వ విప్ మరియు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. సోమవారం గన్నవరం గౌడపేటలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్నదాతల ఆర్థిక భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ పి.యమ్. కిసాన్' పథకం రైతులకు ఎంతో ఊరటనిస్తోందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మూడు విడతలుగా ఒక్కో రైతు ఖాతాలో మొత్తం రూ. 20,000 ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం జమ చేసిందని ఆయన వెల్లడించారు. ఈ నెల 13వ తేదీన మూడవ విడత కింద రూ. 6,000 గన్నవరం నియోజకవర్గం వేదిక గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేరుగా రైతుల ఖాతాల్లోకి చేశారని ఆయన గుర్తుచేశారు. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం బహుముఖ వ్యూహంతో ముందుకు వెళ్తోందని ఎమ్మెల్యే వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు, ఖర్చు తగ్గించే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలను కూడా భారీ రాయితీ పై అందిస్తున్నామని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, బాపులపాడు మండల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల వెంకట గోపాలకృష్ణ, బోడపాటి రవి, పుట్టా సురేష్, కుందేటి చంద్రశేఖర్, మేడేపల్లి రమ, అన్నే హరికృష్ణ, ఏయంసి వైస్ చైర్మన్ కొండేటి



వెంకటేశ్వరరావు,ఎంపీటీసీలుమద్దినేనివెంకటేశ్వరరావు, రంగారావు, కొమ్ము్మరాజు సుధీర్, జాస్తి మురళి, జొన్నలగడ్డ సుధాకర్, తంగిరాల శ్రీనివాసరావు, బుస్సే నాగ ప్రసాద్, కొసరాజు సాయి, రంగబాబు, రఫీ, కొమ్మారెడ్డి రాజేష్, తిరువీధి నరేష్, సొంగా సంతోష్,బండిభాస్కర్, అద్దేపల్లి సాంబశివనాగరాజు, కొల్లా ఆనంద్, నబిగాని కొండయ్య, మోదుగుమూడి వేణుగోపాల్, మొవ్వ వేణుగోపాల్, లంకా అజయ్, కొల్లూరు చంద్రకాంత్, అట్లూరి శ్రీనివాసరావు, నాగబాబు, జనసేన పార్టీ నాయకులు చిమటా రవివర్మ, పచ్చిపాల లక్ష్మణరావు, బీజేపీ నాయకులు ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు మణిమాల వెంకట అప్పారావు, కాగితాల నాగరాజు, కోసూరు వెంకటేష్, కాటూరి విజయభాస్కర్, కంచర్ల సూర్యప్రకాష్ మరియు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కొమ్ము్మరాజు సుధీర్, జాస్తి మురళి, జొన్నలగడ్డ సుధాకర్, తంగిరాల శ్రీనివాసరావు, బుస్సే నాగ ప్రసాద్, కొసరాజు సాయి, రంగబాబు, రఫీ, కొమ్మారెడ్డి రాజేష్, తిరువీధి నరేష్, సొంగా సంతోష్,బండిభాస్కర్, అద్దేపల్లి సాంబశివనాగరాజు, కొల్లా ఆనంద్, నబిగాని కొండయ్య, మోదుగుమూడి వేణుగోపాల్, మొవ్వ వేణుగోపాల్, లంకా అజయ్, కొల్లూరు చంద్రకాంత్, అట్లూరి శ్రీనివాసరావు, నాగబాబు, జనసేన పార్టీ నాయకులు చిమటా రవివర్మ, పచ్చిపాల లక్ష్మణరావు, బీజేపీ నాయకులు ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు మణిమాల వెంకట అప్పారావు, కాగితాల నాగరాజు, కోసూరు వెంకటేష్, కాటూరి విజయభాస్కర్, కంచర్ల సూర్యప్రకాష్ మరియు

# పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఘనంగా

## "ఆవిష్కార్2కే26" 6వ జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం




**అనంతపురం, విద్య, కదిలించే వార్త, మార్చి 16 :** అనంతపురంలోని పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం మరియు మీసా (మెకానికల్ ఇంజినీరింగ్ స్టూడెంట్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో "ఆవిష్కార్2కే26" పేరుతో 6వ జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రం లోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గార్లదిన్నెలోని ఎస్ఆర్ఎఫ్ఎమ్‌టిటిఐ (సదర్న్ రీజియన్ ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్ ఇన్‌స్టిట్యూట్) డైరెక్టర్ డా. పి.పి. రావు , రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా. ఆర్. హఫీజ్ బాషా పాల్గొన్నారు. వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలు మరియు పరిశోధనల ద్వారా యువత తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఇటువంటి సాంకేతిక సదస్సులు విద్యార్థులలో సృజనాత్మకతను మరియు పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సాంకేతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, సాంకేతిక విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఇటువంటి జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియాలు విద్యార్థులలో ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించడమే కాకుండా, దేశంలోని ఇతర కళాశాలల విద్యార్థులతో సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకునే వేదికగా నిలుస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలను కళాశాలలో మరింతగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ టి. శ్రీనివాసులు రెడ్డి మరియు మేనేజ్మెంట్ ప్రతినిధి కె. శ్రీకాంత్ రెడ్డి కార్యక్రమానికి మార్గదర్శకత్వం వహించి విద్యార్థులను అభినందించారు.

ఈ సదస్సుకు కన్వీనర్‌గా మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. ఎల్. బాలసుబ్రమణ్యం, కోఆర్డినేటర్‌గా శ్రీ ఎన్. కార్తికేయన్ వ్యవహరించారు. మెకానికల్ విభాగ అధ్యాపకుల సహకారంతో కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సింపోజియంలో పేపర్ ప్రెజెంటేషన్లు, పోస్టర్ ప్రెజెంటేషన్లు మరియు ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు నిర్వహించగా, వివిధ కళాశాలల విద్యార్థులు తమ సాంకేతిక ఆలోచనలు మరియు ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు అతిథులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు. "ఆవిష్కార్2కే26" ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక విజ్ఞానం పట్ల ఆసక్తి మరింత పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.





# జెసి దివాకర్ రెడ్డి జెసి ప్రభాకర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసిన పెరుమాళ్ళ జీవానంద రెడ్డి



**అనంతపురం, కదిలించే వార్త, మార్చి 16 :** తాడిపత్రి నియోజకవర్గం మాజీ ఎంపి మాజీ ఎమ్మెల్యే జెసి దివాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి లను సోమవారం తాడిపత్రి వారి స్వగృహం మర్యాదపూర్వకంగా కలిసిన వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత పిజే ఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి. జెసి దివాకర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో పాల్గొన్న పత్తి చంద్రశేఖర్




**అనంతపురం, కదిలించే వార్త, మార్చి 16 :** ఆంధ్రరాష్ట్ర సాధన కోసం 58 రోజుల పాటు కఠిన దీక్ష చేసి, అశువులు బాసిన అమరజీవి, భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు అందించిన నిరుపమాన సేవలను స్మరించుకుంటూ ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు, జనసేన పార్టీ తరపున ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# 'మన పల్లె-మన నీరు' పనుల కోసం కొత్త జేసీబీ ప్రారంభించిన జిల్లా ఎ.కలెక్టర్ శ్యామ్ ప్రసాద్





**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, మార్చి 16 :** జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలో జల సంరక్షణ మరియు భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా చేపట్టిన 'మన పల్లె-మన నీరు' పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం తరపున కొత్త జేసీబీ ( జెసిబి) యంత్రాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఆయన ఈ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభానికి ముందే జిల్లాలోని చెరువులు, సప్లై ఛానళ్లు, కాస్కేడ్ చెరువుల్లో పూడికతీత పనులను పూర్తి చేయాలి. నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న కంప చెట్లను తొలగించి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలి. పనుల్లో జాప్యం లేకుండా చూసేందుకే ప్రభుత్వ పరంగా కొత్త యంత్రాలను సమకూర్చుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, డీఆర్వో విజయసారథి , డీటీవో కరుణ సాగర్ రెడ్డి, డ్వామా పీడీ విజయేంద్ర ప్రసాద్, గ్రౌండ్ వాటర్ ఏడీ రాజశేఖర్ రెడ్డి, డి. ఈ. ఈ లు గంగాధర, గంగాద్రి, ఏఈఈ జమున బాయి తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు స్ఫూర్తిదాయకం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, మార్చి 16 :** నేడు స్థానిక కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలు నందు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు గారు. ఆయన నిస్వార్థ సేవలు, అంకితభావం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి అందరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారథి ,ఎస్‌డిసి సూర్యనారాయణ రెడ్డి,ఎఓ సక్సేనా, జిల్లా రెవెన్యూ యంత్రాంగం మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.



# దళితవాడల్లో స్మశాన వాటికల కోసం ధర్నా పోరాటం

**ఎస్టీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి**

**ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు**

**అనంతపురం, కదిలించే వార్త, మార్చి 16 :** అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఎస్సీ ఎస్టీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ దళిత స్మశాన వాటిక జిల్లా వ్యాప్తంగా కేటాయించాలని తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ దళిత ఓట్లతో గద్దెనెక్కిన రాజకీయ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాలు గత ప్రభుత్వాలు మారుతూనే ఉన్నారు కానీ దళితుల సమస్యలు బడుగు బలహీన వర్గాల సమస్యలు కనపడలేదా కుటుంబాలు ఎక్కువ అయ్యే కొద్దీ మరణాల తరువాత పూడ్చడానికి నాలుగు గజాల స్థలం కూడా లేకుండా శవాలను పూడ్చిన స్థలంలోనే మరలా పూడుస్తున్నామని దయచేసి రాజకీయ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామాలను సందర్శించి ప్రతి గ్రామంలోనూ స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలని వాటికి దారిని కూడా చూపాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు రాజకీయ సంఘాల నాయకులు పాల్గొన్నారు





# పిజిఆర్ఎస్ ద్వారా అందిన ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, మార్చి 16 :** పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయసారథి, ఎస్డీసీ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ.... పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 182 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.



# అమరజీవి పొట్టి శ్రీరాములుకి ఘన నివాళులు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

నగరంలోని జిల్లా పరిషత్ లోని డిపిఆర్సీ భవనంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, తదితరులు..

పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాలి

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

అమరజీవి ఆంధ్రకే కాదు దేశానికి ఒక స్ఫూర్తిప్రదాత..

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, మార్చి 16 :** అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోని డిపిఆర్సి భవనంలో సోమవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, అనంతపురం మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, డిఆర్ఓ ఏ.మలోల, రాప్తాడు జడ్పీటిసి చంద్ర, తదితరులు పాల్గొన్నారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు, తదితరులు ఘన నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా రాజధాని అమరావతిలో శాఖమూరు పార్కు వద్ద ఏర్పాటు చేసిన 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించగా, కార్యక్రమన్ని లైవ్ ద్వారా వర్చువల్ విధానంలో వీక్షించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని రూ.150 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టు తలపెట్టగా, 6.80 ఎకరాల స్థలంలో మొదటి దశ పనులు పూర్తి అయ్యాయి. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కేవలం 6 నెలల్లోనే రికార్డు స్థాయిలో పనులు చేపట్టి 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. విగ్రహాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి ఉత్సవాల్లో భాగంగా అమరావతి రాజధానిలో పొట్టి శ్రీరాములు గారి గౌరవార్థం 58 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఆవిష్కరించారని తెలిపారు. విగ్రహం మరియు స్మృతి వనం ఏర్పాటు కోసం ప్రభుత్వం 6.80 ఎకరాల స్థలాన్ని కేటాయించడమే కాకుండా, దాదాపు 150 కోట్ల రూపాయల ఖర్చుతో ఈ ప్రాజెక్టును చేపట్టిందన్నారు. 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు గారి త్యాగాన్ని భవిష్యత్ తరాలకు గుర్తుండేలా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మరియు ఇతర మంత్రుల సహకారంతో ఈ కార్యక్రమం బ్రహ్మాండంగా జరుగుతోందని కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అన్న పేరు వినగానే తనకు మొదట గుర్తొచ్చే పేరు అమరజీవి పొట్టి శ్రీరాములు గారు అని, ఎందుకంటే, మన సోషల్ సైన్స్ టెక్స్ట్ బుక్స్‌లో 'రాష్ట్రాల పునర్విభజన ఎలా జరిగింది?' అనే పాఠంలో ఆయన గురించి ఉండేదని గుర్తుచేసుకున్నారు. పొట్టి శ్రీరాములు కేవలం ఆంధ్రకే కాదు, భారతదేశం మొత్తానికి ఒక స్ఫూర్తిప్రదాత అని, దేశం గర్వించదగ్గ వ్యక్తి ఆయన అని పేర్కొన్నారు. తాను నెల్లూరు జిల్లాలో కలెక్టర్ గా పనిచేయడం అదృష్టమని, ఆయన పేరు మీద ఉన్న జిల్లాలోనే కలెక్టర్ గా సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పొట్టి శ్రీరాములు పూర్వీకుల ఊరైన పడమటిపల్లి ప్రాంతంలో కొన్ని అభివృద్ధి కార్యక్రమాల కోసం మేము ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశామని, ప్రభుత్వం కూడా దీనిపై చాలా ఆసక్తిగా ఉందన్నారు. అమరావతిలో పొట్టి శ్రీరాములు మెగా విగ్రహావిష్కరణను ముఖ్యమంత్రి చేశారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాష్ట్రాలను భాషా ప్రాతిపదికన విభజించాలా లేక పరిపాలనా సౌలభ్యం కోసమా అనే సందిగ్ధంలో ఉన్నప్పుడు, 'భాష' అనేది ప్రజలను కలిపి ఉంచే ఒక బలమైన శక్తి అని పొట్టి శ్రీరాములు నిరూపించారన్నారు. భాష తెలిస్తేనే అక్కడి సంస్కృతి అర్థమవుతుందని, ఆయన చేసిన పోరాటం వల్లే నేడు మనమంతా ఈ స్థితిలో ఉన్నామన్నారు. దయచేసి అందరూ కూడా ఆయన స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. అందరికీ పొట్టి శ్రీరాములు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, అనంతపురం మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని, 58 రోజులుపాటు నిరాహారదీక్ష చేసి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేయడంతో తెలుగు వారికంటూ ఒక రాష్ట్రం ఏర్పడటం జరిగిందన్నారు. పొట్టి శ్రీరాములు లాంటి మహనీయుల చరిత్ర భావితరాలకు తెలియాలని, మన రాష్ట్రం ఎలా ఏర్పడిందని తెలియజేయడానికి ఇటువంటి కార్యక్రమాలు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేస్తున్నారన్నారు. అమరావతి రాజధానిలో పొట్టి శ్రీరాములు గారి గౌరవార్థం 58 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారన్నారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని అమరజీవి పొట్టి శ్రీరాములు నిస్వార్థంగా పోరాడి ప్రాణాలు వదిలారన్నారు. ఇటువంటి మహనీయుల త్యాగం ఫలించాలంటే అందరం కలిసి ఉండాలన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ప్రభుత్వం రాష్ట్ర కార్యక్రమంగా ఏర్పాటు చేసిందని, ఆయన స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఆన్సెట్ మేనేజర్ ఎం.శ్రీనివాసులు, సూపరింటెండెంట్ అన్వర్ భాష, నాయకులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలిఅర్జీదారులు

## సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, మార్చి 16 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీ డ్రెస్సెల్ సిస్టం , పి జి ఆర్ ఎస్) మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాల ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అలాగే అర్జీదారుల సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వారితోపాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్ వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని అర్జీదారులకు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీ దారులు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులో తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించి వాటిని తగ్గించాలన్నారు. అధికారులకు సూచించారు. క్రింది స్థాయి ఉద్యోగ, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి అర్జీలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు కచ్చితంగా పరిశీలించాలని బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై 405 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ ఈ శేషాద్రి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు, హౌసింగ్ పీడీ శైలజ, డి ఎండబ్ల్యూ రామ సుబ్బారెడ్డి, డిఆర్డిఏ పిడి శైలజ, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డి ఎం హెచ్ వో డా .ఈ.బీ.దేవి ఏవో అలెగ్జాండర్ ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# పరమశివుడు, కాలభైరవేశ్వరునికి విశేష పూజలు



పులివెందుల కదిలించే వార్తా మార్చి16

పులివెందుల పట్టణలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరునికి, కాలభైరవేశ్వరునికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి, పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు, కాలభైరవేశ్వరునికి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు శివునికి విశేష పూజలు అందించడంతోపాటు కాలభైరవేశ్వరునికి కూడా ప్రత్యేక పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ సందర్భంగా రుద్రా స్వామి మాట్లాడుతూ ప్రతిరోజు కాలభైరవేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా కాలభైరవేశ్వరునికి పూజా కార్యక్రమాలు చేయించాలనుకుంటే ఆలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండొ మెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

పులివెందుల కదిలించే వార్త మార్చి 16

పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ ఇంచార్జి వై ఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ సి.ముని కుమార్ మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో అమర జీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణత్యాగం చేసిన మహనీయుడు. ఆయన 1901 మార్చి 16న మద్రాసులో జన్మించారు.



గాంధేయవాదిగా, ఉద్యమ నేతగా ప్రజల హృదయాల్లో నిలిచారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేద్దాం

పులివెందుల కదిలించే వార్త మార్చి 16

మహానుభావుడు, త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు అని, పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తి యావత్ తెలుగు జాతికి ఆదర్శమని పులివెందుల పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా పులివెందుల పూల అంగళ్ళ వద్ద, ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ మరియు ఆర్య వైశ్యులు వైసిపి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుని త్యాగం ఈనాటికీ మనకు స్ఫూర్తి. మహాత్మ గాంధీజీ అడుగుజాడల్లో నడచి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాలుపంచుకున్న ఆయన జీవితంలో ఎన్నో పోరాటాలు చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం, ముఖ్యంగా తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం సాధించడం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారు. ఆ అమరజీవిని స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ చంద్రమౌళి, శ్రీరాములు, పద్మనాభ రెడ్డి, సుబ్బయ్య, రవి, బ్యాటరీ ప్రసాద్, విజయ్, బండల మురళి, ఈశ్వరయ్య, కొంగనపల్లి రవి, ఆర్యవైశ్యులు కొత్త రవికుమార్ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్




వేముల కదిలించే వార్త మార్చి 16:

వేముల మండలంలో జరుగుతున్నటువంటి పదవ తరగతి విద్యార్థులకు సోమవారం నిర్వహిస్తున్న పరీక్షల సమయం కు గాను ఎస్సై పి ప్రవీణ్ కుమార్ బయట ప్రాంతంలో తనిఖీ చేస్తూ ఎవరు పరీక్ష కేంద్రం వద్ద ఉండకూడదని ఆదేశాలు జారీ చేశారు .ఈ సందర్భంగా ఎస్సై పి ప్రవీణ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ జడ్పీహెచ్ స్కూల్ పరిధిలో జరుగుతున్నటువంటి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రం బయట 144 సెక్షన్ అమలులో ఉందని పరిసర ప్రాంత ప్రజలకు క్షుణంగా వివరించారు .కేంద్రాల ఆవరణం లోకి ఎవరైనా వెళితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటికే వేముల మండలం లోని పలు ప్రాంతాల్లో ఉన్నత పాఠశాల పరిసరాలలో పరిశీలించడం జరిగిందని, పరీక్ష కేంద్రంల వద్ద గట్టి బందోబస్త ను ఎస్ఐ పి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.

# వేల్పుల రాము సేవలు అభినందనీయం

వేముల కదిలించే వార్త మార్చి 16:

వేల్పుల గ్రామంలో స్థానిక చర్చిలో యేసు ప్రభు మందిరానికి వచ్చే వారందరికీ సంవత్సరం పొడవునా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి (వేల్పుల రాము) తెలియజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ యేసు ప్రభువు కృపతో ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు అయ్యే ఖర్చును చెక్కు రూపంలో చర్చి పాస్టర్ కు అందజేశారు.



యేసు ప్రభువు మందిరం కి వచ్చే ప్రతి ఒక్కరికి ప్రేమతో భోజనం వడ్డించడం ద్వారా సేవ చేయడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఆదివారం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల చర్చికి వచ్చేవారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చర్చి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# త్యాగానికి నిలువెత్తు రూపం పొట్టి శ్రీరాములు నివాళులర్పించిన జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి



పులివెందుల కదిలించే వార్తా మార్చి 16

పులివెందులలోని పూల అంగళ్ల కూడలి వద్ద అత్యంత గౌరవప్రదంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా సోమవారం పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి టిడిపి శ్రేణులు కలిసి ఘన నివాళులు అర్పించారు. ముందుగా మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో అంజలి ఘటిస్తూ, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై ప్రాణత్యాగం చేసిన శ్రీరాములు నిస్వార్థ సేవలను మరియు వారి మహోన్నత ఆశయాలను స్మరిస్తూ, తెలుగు జాతి ఉన్నంత వరకు అమరజీవి కీర్తి అజరామరమని, వారి త్యాగఫలమే నేటి మన రాష్ట్ర ఏర్పాటుకు మూలకారణమని ప్రస్తావన, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని ప్రజాప్రతినిధులు ఉద్ఘాటించరు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్, టీడీపి నాయకులు తూగుట్ల మధు, నాలగారి భాస్కర్ రెడ్డి, కొరియర్ ప్రసాద్, సాయి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో అన్ని దానాలు ఆత్మసంతృప్తినిస్తాయి రంజాన్ తోఫా పంపిణీ చేసిన చైర్మన్ వరప్రసాద్



పులివెందుల కదిలించే వార్త మార్చి 16

పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే అన్ని దానాలు ఆత్మ సంతృప్తినిస్తాయని పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ రంజాన్ తోఫా పంపిణీ సందర్భంగా పేర్కొన్నారు. పులివెందులలోని స్థానిక జామియా మసీద్ దగ్గర మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ముస్లిం నాయకులు నూరుల్లా మరియు ఇతర మైనార్టీ నాయకులతో కలిసి రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో చైర్మన్ వరప్రసాద్ సొంత నిధులతో పేద ముస్లిం కుటుంబాల ఇళ్లలో సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని తన వంతు సహాయంగా నిత్యవసర సరుకుల పంపిణీ గడచిన ఆరు సంవత్సరాల నుండి కొనసాగుతోందని పేద ప్రజల జీవితాలలో వెలుగులకు సహాయ సహకారాలు అందించే వరప్రసాద్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తోఫా పంపిణీ కోపం వచ్చిన చైర్మన్ వరప్రసాద్ కి ముస్లిం సోదరులు సాంప్రదాయంగా వారి కుడి చేతికి జామీఇమాం



కట్టి దుశాల్వతో సత్కరించారు. తదాంతరం మౌలానా ముహమ్మద్ ఆరిషా మరియు ముస్లిం సోదరులు ఆయన కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నూర్‌బాషా సంఘం అధ్యక్షులు ఓ. రసూల్ డాక్టర్. బాబ్జాన్, వైసీపీ పట్టణ అధ్యక్షులు షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే సునీత ఆరాటం జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

- రాజకీయ లబ్ధి కోసమే సునీత ఆరాటం
- చంద్రబాబుకు రాజకీయ అవసరమున్న సమయంలో సునీత బయటకు వస్తారు
- ఏకపక్షంగా సిబిఐ దర్యాప్తు
- జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త మార్చి 16

రాజకీయ లబ్ధి కోసమే సునీత ఆరాటపడుతున్నారని, చంద్రబాబుకు రాజకీయ అవసరం ఉన్న సమయంలో సునీత బయటకు వచ్చి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని, వివేక హత్య కేసులో ఏకపక్షంగా సిబిఐ విచారణ కొనసాగిందని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం న్యూఢిల్లీ నుండి వివేక కేసుకు సంబంధించి పలు విషయాలను జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మీడియాకు తెలుపుతూ వివేక కేసుకు సంబంధించి ఆయన కుమార్తె సునీత అనేక అంశాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని, వివేకానంద రెడ్డిది గుండెపోటు అనే సృష్టించింది సునీతతో పాటు నర్రెరెడ్డి రాజశేఖర్ రెడ్డి అనే వ్యక్తులని, వివేక హత్య గురించి ముందుగా పోలీసులకు సమాచారం ఇచ్చింది తానేనని, తప్పుడు సాక్షాలు చెప్పాలని సునీత కొందరిపై ఒత్తిడి చేశారని, వారు చెప్పినట్లే సిబిఐకి చెప్పాలని సునీత బెదిరించారని, రామ్ సింగ్ విచారణ అధికారిగా వచ్చాక కేసు పక్కదారి పట్టడం జరిగిందని, సిబిఐ డైరెక్టర్ కు అనేక సాక్షాలు సమర్పించి విచారణ జరిపించాలని అనేక సందర్భాలలో అభ్యర్థించామని అలా కాకుండా సిబిఐ తనకు నచ్చిన వారిని మాత్రమే పిలిపించి మాట్లాడారని, వైయస్ వివేకా కేసును చంద్రబాబు రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారని, వచ్చే ఎన్నికల వరకు వివేకా కేసు కొనసాగదీయాలనేది సునీత చంద్రబాబుల ప్రధాన ఉద్దేశం అని, సిబిఐ స్టేట్మెంట్ తీసుకునే సమయంలో సునీతను లెటర్ గురించి వివరణ అడగగా లెటర్ గురించి సిబిఐ అడిగిన ప్రశ్నలకు సునీత సరైన సమాధానం అందించలేదని, సునీత కీలక అంశాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని, సునీత కు దస్తగిరి అత్యంత ఆప్తుడని, దస్తగిరి బెయిల్ రద్దు కాకుండా సునీత అడ్డుకుంటున్నారని, దస్తగిరి తరపున లుద్రా న పెట్టి కేసు వాదనలు వినిపిస్తున్నారని, విచారణ సక్రమంగా చేయాలని సిబిఐ డైరెక్టర్లకు అనేకసార్లు విన్నవించుకున్నామని మూడేళ్లుగా విచారణ సక్రమంగా జరగకుండా సునీత అడ్డుకుంటున్నారని, ఏదో ఒక రోజు నిజం బయటకు వస్తుందని ఈ కేసును సిబిఐ న్యాయస్థానం ద్వారా త్వరగా విచారణ పూర్తి చేయాలని అనేకసార్లు పేర్కొన్నామని, దస్తగిరి, డ్రైవర్ ప్రసాద్, రాజశేఖర్ ఇచ్చిన స్టేట్మెంట్లను సునీత చదవలేదని, హత్యకు ముందు రోజు రాజశేఖర్ ను ఎందుకు కాళహస్తికి పంపించారో తెలియాలని, చివరి రోజుల్లో వివేకానంద రెడ్డిని మానసికంగా వేధించారని, డాక్యుమెంట్స్ కోసమే వివేకానంద రెడ్డిని హత్య చేశామని దస్తగిరి చెప్పారని, పిఏ కృష్ణారెడ్డి ఇచ్చిన లెటర్ ను సునీత పోలీసులకు ఎందుకు అందించలేదు తెలియాలని, సిబిఐ విచారణ ఏకపక్షంగా కొనసాగిందని హత్య జరిగిన రోజు చంద్రబాబు అధికారంలో ఉన్నారని సాక్షులకు శిక్షణ ఇచ్చి మరి నాపై వ్యతిరేకంగా వాంగ్మూలాలు ఇప్పించారని, శివప్రసాద్ రెడ్డి తనకు ఫోన్ చేసి వివేకాకు గుండెపోటు అని చెప్పారని, గుండెపోటు వచ్చిందని థియరీ సృష్టించింది సునీత రాజశేఖర్ రెడ్డి అని దీనిపై ఎందుకు విచారణ జరగడం లేదు అర్థం కావడం లేదని, వివేకాను ఆయన కుటుంబం వదిలేసిందని, ఆయన చెక్ పవర్ తీసేసారని మరియు ఆయన కొడుకుకు ఆస్తులు దక్కకుండా ఉండేందుకే వివేకాను హత్య చేసి ఉండవచ్చునే కోణంలో ఎందుకు దర్యాప్తు చేయడం లేదని ఈ అంశాలపై ఇప్పటికే ప్రధానమంత్రి మరియు హోమ్ మంత్రులకు లేఖ రాయడం జరిగిందని, చట్టం, ధర్మం మరియు దేవుడిపై నమ్మకంతో ముందుకెళుతున్నామని దేవుడిపై పూర్తి నమ్మకంతో ఉన్నామని అవినాష్ రెడ్డి పేర్కొన్నారు.

# పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేద్దాం

పులివెందుల కదిలించే వార్త మార్చి 16

మహానుభావుడు, త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు అని, పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తి యావత్ తెలుగు జాతికి ఆదర్శమని పులివెందుల పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా పులివెందుల పూల అంగళ్ళ వద్ద, ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ మరియు ఆర్య వైశ్యులు వైసిపి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుని త్యాగం ఈనాటికీ మనకు స్ఫూర్తి. మహాత్మ గాంధీజీ అడుగుజాడల్లో నడచి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాలుపంచుకున్న ఆయన జీవితంలో ఎన్నో పోరాటాలు చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం, ముఖ్యంగా తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం సాధించడం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారు. ఆ అమరజీవిని స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ చంద్రమౌళి, శ్రీరాములు, పద్మనాభ రెడ్డి, సుబ్బయ్య, రవి, బ్యాటరీ ప్రసాద్, విజయ్, బండల మురళి, ఈశ్వరయ్య, కొంగనపల్లి రవి, ఆర్యవైశ్యులు కొత్త రవికుమార్ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యువతకు ప్రోత్సాహం ఉంటుంది నారా లోకేష్

---40 ఏళ్లుగా పార్టీలో ఉన్నారు.. మీ కుటుంబాన్ని మర్చిపోము
--- కేయం బ్రదర్స్ కు హిత, ధైర్య వచనాలు తెలియజేసిన నారా లోకేష్



అనంతపురం, కదిలించే వార్త, మార్చి 16 :

మీరు మా కుటుంబ సభ్యులు... మాతోనే దశాబ్దాలుగా ప్రయాణం కొనసాగిస్తున్నారు... మీ కుటుంబాన్ని మేము మర్చిపోము... మా అండదండలు ఎప్పటికీ ఉంటాయి అంటూ కేయం బ్రదర్స్ అనంత మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షద్, అరాఫత్ లకు మంత్రి నారా లోకేష్ అభయ హస్తం అందించారు.... విజయవాడలోని ముఖ్యమంత్రి స్వగృహంలో మంత్రి నారా లోకేష్ తో అనంత మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షద్, అరాఫత్ లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు... ఈ సందర్భంగా నారా లోకేష్ తమను ఎంతో ఆప్యాయంగా పలకరించారని కేఎమ్ బ్రదర్స్ ఆనందం వ్యక్తం చేశారు.... యువతకు తెలుగుదేశం పార్టీలో ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని... మిమ్ములను ప్రోత్సహించే బాధ్యత నాదేనని నారా లోకేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు... టిడిపి మైనార్టీల పక్షపాతి అని.. మైనార్టీ యువతను ప్రోత్సహించడంలో తాము ఎప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా యువ నాయకులకు నారా లోకేష్ హామీ ఇచ్చారు... దివంగత జకీవుల్లా ప్రతి ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ఏ విధంగా కృషి చేశాడు అనే విషయం ఈ సందర్భంగా లోకేష్ గుర్తు చేసుకున్నారు... తమ నాయకుడు మంత్రి లోకేష్ తో దాదాపు 30 నిమిషాలు గడిపినందుకు కేయం బ్రదర్స్ ఆనందం వ్యక్తం చేశారు.

# భవన నిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం పట్టించుకోని పాపాను పోలేదు



కదిలించే వార్త, అనంతపురం జిల్లా, మార్చి 16 : స్థానిక భైరవ నగర్ లో లేబర్ ఆఫీస్ దగ్గరికి హౌసింగ్ బోర్డ్ క్రాస్ నుండి కార్మికుల జనం కదంబెక్కిన ర్యాలీగా చేసుకుంటూ నినాదాలు హోరెత్తాయి కార్మికుల పెద్ద ఎత్తున 300 మంది దాకా ర్యాలీగా బయలుదేరి భైరవ నగర్ లో లేబర్ ఆఫీస్ ముందర ధర్నా నిర్వహించడం జరిగింది. భవన నిర్మాణ కార్మికుల ఐ ఎఫ్ టి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు తరలి రావడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాత ఇరవై తొమ్మిది చట్టాలను కుదిస్తూ నాలుగు లేబర్ కోట్లుగా ఏర్పాటు చేసి జీవో తెచ్చింది ఆ జీవో ని వెంటనే ఎత్తివేయాలని నాలుగు లేబర్ కోట్లు రద్దు చేసే అంతవరకు పోరాడుతామని కార్మికుల రావలసినటువంటి సంక్షేమ పథకాలు అన్నీ కూడా అమలుపరచాలని ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేయడం జరిగింది. కార్మికుడు సాధారణంగా మరణం పొందితే 5 లక్షల రూపాయలు యాక్సిడెంట్ గా మరణిస్తే 10 లక్షల రూపాయలు కార్మికుడు కుటుంబానికి వెంటనే అందజేయాలని ఐఎఫ్టియు డిమాండ్? కార్మికుడా బిడ్డలకు పెళ్ళికానుక లక్ష రూపాయలు దాకా ఇవ్వాలని కార్మికుడు పిల్లలకు చదువుల కోసం నెలకు 5000 రూపాయలు సంవత్సరానికి 60.000 రూపాయలు చెల్లించాలి ఐఎఫ్టియు తరఫున భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్ చేయడం జరిగింది. ఐఎఫ్టియు భవన నిర్మాణ కార్మిక సంఘానికి మద్దతుగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగరాజు, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ కోశాధికారి రాయుడు అఖిల భారత్ రైతు కూలీ సంఘం తరిమెల రామాంజనేయులు, గుంతకల్లు రామాంజనేయులు, పామిడి మండలం నుంచి రంగనాయకులు, తిరుపాలు, ఓబులేసు, పట్టణ పేదల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్ జిల్లా అధ్యక్షులు వీరనారప్ప స్టూడెంట్ యూనియన్ పి డి ఎస్ యు టౌన్ కార్యదర్శి బండారు శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ఏపీ, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యువో మహిళా సంఘం శోభక్క, లక్ష్మి, డి సుంకమ్మ, ఇంద్రవతి, నాగరాజు, కటారి రాజు మున్నా, నార్పల ఆదినారాయణ, పెద్దన్న ఆంజనేయులు, సుధాకర్, నరసింహులు, కుడేర మండలం నుండి భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ అంజి కన్వీనర్ గంగాధర్, సంతోష్ నాయక్, ఎస్ఎం భాష, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయులు అమరజీవి పొట్టి శ్రీరాములు

**- నగరపాలక సంస్థ కమీషనర్ జస్వంత్ రావు**
**- నగరపాలక సంస్థ లో పొట్టి శ్రీరాములు జయంతి**
**- హాజరైన డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి**

అనంతపురం, కదిలించే వార్త, మార్చి 16 :

ఆంధ్ర రాష్ట్ర అవతరణలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కీలక పాత్ర పోషించారని,,ఇవాళ భౌతికంగా ఆయన లేకున్నా. ఆ మహనీయుడు చూపిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని సోమవారం నగరపాలక సంస్థ ఆవరణంలో ఉన్న ఆయన విగ్రహానికి కమీషనర్ జస్వంత్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన గొప్ప మనిషి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. నగరపాలక సంస్థలో విధులు నిర్వర్తించే ప్రతి ఉద్యోగి వారి విధులను గురుతర బాధ్యతగా నిర్వర్తించడమే అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములకు మనం అందించే నివాళి అని పేర్కొన్నారు. నగరపాలక సంస్థకు వచ్చే ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సిబ్బందిని కమీషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి, నగరపాలక సంస్థ ఎస్ ఈ రాజశేఖర్, డిఈ వెంకటసుబ్బయ్య, హార్టికల్చర్ ఏడి లక్ష్మయ్య, మేనేజర్ ఖయ్యాం, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీస్వామి వారి హుండీ లెక్కింపు మొత్తం రూ.1,15,10,416/-





**కదిరి పట్టణం, కదిలించే వార్త, మార్చి 16 :**
ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశియున్నశ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము కదిరి పట్టణము, శ్రీ సత్యసాయి జిల్లా., ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం: 08494 - 221066, 221366 email:endow`eokadiri@gov.in,ac_eo_kadiri@yahoo.co.inWebSite www.aptemples.ap.gov.inశ్రీస్వామి వారి హుండీ లెక్కింపు మొత్తం రూ.1,15,10,416/-శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము, కదిరి కి సంబందించిన హుండిల లెక్కింపు కార్యక్రమము 16.03.2026 వతేది సోమవారము లెక్కింపు పూర్తి అయినందున నగదుగా రు.1,15,10,416/-లు మొత్తము 35 రోజులకు వచ్చినది. బంగారు 02 గ్రాములు, వెండి 305 గ్రాములు కలదు.హుండీల లెక్కింపు కార్యక్రమము ఆలయ కార్యనిర్వహణాధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి అధ్వర్యములో లెక్కింపు చేపట్టడమైనది. హుండీ లెక్కింపు పర్యవేక్షణాధికారిగా వెంకటేశ్వరలు, సీనియర్ సహాయకులు, జిల్లా దేవాదాయశాఖ కార్యాలయము వారు హాజరు అయినారు. హుండి లెక్కింపు కార్యక్రమములో దేవస్థానము సిబ్బంది మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, యం.జి.రోడ్డు బ్రాంచ్, బి.రామక్రిష్ణరెడ్డి, మేనేజర్, బ్యాంకు సిబ్బందితో పాటు వివిధ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.Flow to the Official links:::`https://www.instagram.com/slns_temple_kadiri/https://www.facebook.com/LakshmiNarasimhaSwamyKadiriPage శ్రీమత్-ఖాద్రీ-లక్ష్మీనరసింహ-స్వామి-వారి-దేవస్థానము-కదిరి-పట్టణము-https://www.facebook.com/profile.php?idR100089703767794 bDonations/Sevas / Darshanam / the Below link for Official Govt Website https://www.aptemples.ap.gov.in/en`in/home search temple and type kadiri



then display in Devasthanam Name

## నేను కూడా యూట్యూబర్స్ కు అభిమానినే యూట్యూబర్స్ కి ఉగాది పురస్కారాల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి

**సమాజంలో వారి పాత్ర చాలా కీలకంగా మారింది**
**యూట్యూబర్స్ కి ఉగాది పురస్కారాల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి**
**జిల్లా లైబ్రరీ హాల్లో యూట్యూబర్స్ కి ఉగాది పురస్కారాలు**

**అనంతపురం, కదిలించే వార్త, మార్చి 16 :**
సమాజంలో యూట్యూబర్స్ పాత్ర చాలా కీలకంగా మారిందని.. టీవీ రంగం కంటే ఇప్పుడు ఎక్కువ మంది యూట్యూబ్ చూస్తున్నారని అనంతపురం అర్బన్



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మాజీ జానపద అకాడమీ చైర్మెన్, టిడిపి సీనియర్ నాయకుడు పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో యూట్యూబర్స్ కు ఉగాది పురస్కారాలు ప్రదానం జరిగింది. జిల్లా లైబ్రరీ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వివిధ అంశాలను యూట్యూబ్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్న వారిని ఇక్కడ పురస్కారాలు అందజేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఏదైనా విషయం తెలుసుకోవాలంటే టీవీలు చూసేవారని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారిందన్నారు. టీవీల ముందు కూర్చొని చూసే వారి సంఖ్య తగ్గిందని.. టెక్నాలజీ పెరిగిన నేపథ్యంలో సెల్ ఫోన్ లోనే మొత్తం అన్ని అంశాలు చూస్తున్నారని దగ్గుపాటి అన్నారు. చాలా సందర్భాల్లో వాటి ద్వారానే ముఖ్యమైన అంశాలు తెలుసుకుంటూ ఉంటానని అన్నారు. డాక్టర్ హరి ప్రసాద్ యూట్యూబ్ కి తాను చూస్తుంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. అనంతపురం యాసలో ఆయన చేసే వీడియోలు చాలా ఆకట్టుకుంటాయన్నారు. యూట్యూబర్స్ కు ఎలాంటి సహకారం కావాలన్నా చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం దృష్టికి



రాకుండా అనేక అంశాలు ఉంటాయని... వాటిని వెలుగులోకి తీసుకురావడంలో న్యూస్ ఛానల్స్ ప్రముఖ పాత్ర వహిస్తుంటాయన్నారు. అయితే ఇటీవల యూట్యూబర్స్ చాలా లోతుగా అన్ని అంశాలు పరిశీలించి వెలుగులోకి తీసుకొస్తున్నారన్నారు. అనంతపురం జిల్లాలో రైతాంగం ఇతర సామాజిక అంశాల గురించి యూట్యూబర్స్ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేవి చాలా సందర్భాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన పొట్లూరి హరికృష్ణను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు.

## భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అమరజీవి జయంతి సందర్భంగా మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి

- **టవర్ క్లాక్ వద్ద పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులర్పించిన మంత్రి, ఎమ్మెల్యే**
- **అమరజీవి త్యాగానికి ప్రతీకగా 58అడుగుల విగ్రహం ఉంటుంది**
- **ఆర్యవైశ్యలది దేశ ఆర్థిక ప్రగతిలో కీలక పాత్ర.. మంత్రి, ఎమ్మెల్యే దగ్గుపాటి**





**అనంతపురం, కదిలించే వార్త, మార్చి 16 :**
ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువారు ఈరోజు ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారంటే... దానికి మొదట బీజం వేసింది ఆనాడు పొట్టి శ్రీరాములు అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో జరిగిన పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఉండాలని మొట్టమొదట పోరాడింది పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన పోరాటం వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని ఆ తర్వాత మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ సహా అనేక భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని.. వారి అస్తిత్వాన్ని కాపాడుకునే దిశగా వారు పోరాటం చేశారన్నారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందంటే అది ఆ రోజు పొట్టి శ్రీరాములు రాష్ట్ర సాధన వలనేనన్నారు. ఆర్యవైశ్యులు ఎక్కడ ఉన్నా.. ఆర్థికంగా రాణిస్తూ చాలా లో ప్రొఫైల్ మెయింటైన్ చేస్తున్నారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో వారు బలమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగువారికి ఒక రాష్ట్రం ఉండాలని పొట్టి శ్రీరాములు 58రోజుల పాటు ప్రాణాన్ని పణంగా పెట్టి.. రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఆ మహానీయుని త్యాగం గుర్తుండేలా ఈ ప్రభుత్వం చొరవ తీసుకుందని.. ఇందులో ఆర్యవైశ్య సంఘాన్ని కూడా భాగస్వామ్యం చేశారన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో పాటు ఆయన దళితుల గౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడారని గుర్తు చేశారు. దేవాలయ ప్రవేశ హక్కు కోసం చేసిన ఉద్యమం ప్రత్యేకంగా నిలిచిందని.. ఆయన పోరాటం సమాజంలోని ప్రతి వర్గం కోసం అన్న విషయం ఆరోజే అర్థమైందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీగా నిలుస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.



## అమరజీవి ఆంధ్రకే కాదు దేశానికి ఒక స్ఫూర్తిప్రదాత

**అమరజీవి పొట్టి శ్రీరాములు గారికి ఘన నివాళులర్పించిన అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్**







**అనంతపురం, కదిలించే వార్త, మార్చి 16 :**
అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ కే కాదు దేశానికే స్ఫూర్తి ప్రదాత అని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ లోని డిపిఆర్సీ భవనంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తో కలిసి పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజధాని అమరావతిలో శాఖమూరు పార్కు వద్ద ఏర్పాటు చేసిన 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ గారు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర మంత్రులు ఆవిష్కరించగా, కార్యక్రమన్ని లైవ్ ద్వారా వర్చువల్ విధానంలో వీక్షించారు. పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతిని పురస్కరించుకుని రూ.150 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టు తలపెట్టగా, 6.80 ఎకరాల స్థలంలో మొదటి దశ పనులు పూర్తి అయ్యాయి. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కేవలం 6 నెలల్లోనే రికార్డు స్థాయిలో పనులు చేపట్టి 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. విగ్రహాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంతపురం శాసనసభ్యులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి ఉత్సవాల్లో భాగంగా అమరావతి రాజధానిలో పొట్టి శ్రీరాములు గారి గౌరవార్థం 58 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారని తెలిపారు. విగ్రహం మరియు స్మృతి వనం ఏర్పాటు కోసం ప్రభుత్వం 6.80 ఎకరాల స్థలాన్ని కేటాయించడమే కాకుండా, దాదాపు 150 కోట్ల రూపాయల ఖర్చుతో ఈ ప్రాజెక్టును చేపట్టిందన్నారు. 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు గారి త్యాగాన్ని భవిష్యత్ తరాలకు గుర్తుండేలా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మరియు ఇతర మంత్రుల సహకారంతో ఈ కార్యక్రమం బ్రహ్మాండంగా జరుగుతోందని కొనియాడారు.

## శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ విజయవంతం చేయాలి నగరపాలక సంస్థ కమీషనర్ జస్వంత్ రావు

- **పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలి**
- **సామాజిక స్పృహతో నగర ప్రజలు ముందుకెళ్లాలి**
- **నగరపాలక సంస్థ కమీషనర్ జస్వంత్ రావు**





**అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, మార్చి 16 :**
పారిశుద్ధ్యం మెరుగులో భాగంగా నగరంలో ఈరోజు ప్రధాన రహదారులు కోర్టు రోడ్డు, రహమత్ నగర్, జీసస్ నగర్, అరవింద్ నగర్, సాయి నగర్, గాంధీ బజార్, గుత్తి రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్ లో పారిశుద్ధ్య పనులను నగర కమీషనర్ జశ్వంత రావు పర్యవేక్షించారు. అనంతరం చెరువు కట్ట ఆనుకుని ఉన్న వాటిని పూర్తిగా. కంపచెట్లు, చెత్త, ప్లాస్టిక్ కవర్లు వాటిని తొలగించినప్పుడు నగర పారిశుధ్యం మెరుగవుతుందని కమీషనర్, ఇంచార్జ్ ఎంహెచ్ఓ కి చూపించి మరీ ఇలా చేయండి అని చెప్పడం జరిగింది, వివిధ ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజారోగ్య సిబ్బందికి నగరపాలక సంస్థ కమీషనర్ జస్వంత్ రావు ఆదేశించారు. ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతాల్లో జరుగుతున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ను ఆయన తనిఖీ చేశారు. డివైడర్ మధ్య లో ఉన్న పిచ్చి మొక్కలు, రాళ్లు, మట్టి పూర్తిగా తొలగించి, చెత్తను ఎప్పటికప్పుడు కంపోస్ట్ కు తరలించాలన్నారు. ఎంహెచ్ఓ, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు సమన్వయం చేసుకొని పారిశుధ్యం మెరుగుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యదర్శులు పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకునేలా కార్మికులను సమన్వయం చేసుకోవాలన్నారు. జాబ్ చార్ట్ ప్రకారం ప్రతి ఒక్కరూ విధులకు హాజరు కావాల్సిందేనని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలపై కూడా ప్రత్యేకంగా ఉంచి, అందించిన వారిపై అపరాధ రుసుం వేయాలన్నారు. పారిశుద్ధ్య మెరుగులో ప్రజల భాగస్వామ్యం కూడా తప్పకుండా ఉండాలన్నారు. ప్రజలు సామాజిక స్పృహ తో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నగరపాల సంస్థ సిబ్బందికి అందించాలన్నారు. అందరి సహకారంతోనే నగరాభివృద్ధి నగర సుందరీకరణ సాధ్యపడుతుందన్నా.అనంతరం అన్నక్యాంటీన్, గుత్తి రోడ్ సందర్శించి టోకెన్ నమోదు, సమయపాలన ఆహారనాణ్యత మరియుపరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.తదుపరి తిలక్ రోడ్డు, శ్రీ కంఠం సర్కిల్, ఆర్ యఫ్ రోడ్డు, ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు, ఫ్లై ఓవర్ బ్రిడ్జి, నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు కల్యాణదుర్గం రోడ్డు నుండి రుద్రంపేట వరకు ఉన్న సర్వీస్ రోడ్డు లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నరసింహులు, ఎం.హెచ్.ఓ (I/c), శానిటేషన్ ఇన్స్పెక్టర్లు శివయ్య నాగరాజు మరియు శానిటేషన్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నకు సమగ్ర ప్రోత్సాహం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

- **రైతన్నా.. మీకోసం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి**
- **రైతన్నా మీకోసం కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వ**
- **కార్యక్రమాలు, పథకాలు, అన్ని విషయాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి**
- **బుక్కరాయసముద్రం మండలం కొట్టాలపల్లిలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, మార్చి 16 :**
ప్రభుత్వం నుంచి రైతన్నకు సమగ్ర ప్రోత్సాహం అందించడం జరుగుతోందని, రైతన్నా.. మీకోసం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు, అన్ని విషయాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం బుక్కరాయసముద్రం మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసమే రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ఈనెల 16, 17, 18, 23, 24, 25వ తేదీలలో ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాలో పెద్దగా నీరులేదని, వరికాకుండా వేరే ఇతర పంట ఏమైనా పండించగలుగుతారా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంతవరకు కొత్త పంటలు సాగు చేయాలన్నారు. ఉద్యాన పంటలు సాగు చేస్తే ప్రభుత్వం నుంచి మైక్రో ఇరిగేషన్ ఏర్పాటు ఇతర రకాల సహకారం అందిస్తామన్నారు. రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎంఎఫ్ఎం, పిఎంఈజీపి లాంటి పథకాలు అమలు చేస్తోందని, ఇందులో 35 శాతం సబ్సిడీ పోగా, 10 శాతం రైతు వాటా చెల్లించాల్సి ఉంటుందని, మిగిలినది రుణం తీసుకోవచ్చన్నారు. రైతులు వాల్యూ అడిషన్ యూనిట్ పెట్టేందుకు ముందుకు రావాలన్నారు. రైతులను వాల్యూ అడిషన్ వైపు మరల్చాలని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు సూచించారు. ఏపీఏఐఎంఎస్ (APAIMS) అగ్ని యాప్ ను రైతుల మొబైల్ లో డౌన్లోడ్ చేయించగా, ఎలా వాడాలి అర్థం కావడం లేదని, రైతులకు డెమోన్స్ట్రేషన్ చేయించాలన్నారు. యాప్ లో రైతులకు కావాల్సిన సలహాలు, సూచనలు, పథకాలు, సాంకేతిక విషయాలు అన్నీ ఉంటాయని, యాప్ ను ఉపయోగించేలా చూడాలని, రైతులకు అన్ని విషయాలు తెలపాలన్నారు. ఈ సందర్భంగా పలు రైతులు పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎం.రవి మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమాన్ని పరిశీలించడానికి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. రైతులకు వ్యవసాయంలో మెలకువలు, విధివిధాలను, ప్రభుత్వ కార్యక్రమాల గురించి తెలియజేయాలని, ఏ పంటలు వేసుకోవాలి, ప్రకృతి వ్యవసాయం పద్ధతులు, తదితర వాటి గురించి ఈ కార్యక్రమంలో వివరించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో



సల్మాన్ దాస్, సర్పంచ్ పార్వతి, హౌసింగ్ డిఈ రామ్మూర్తి, డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు, పిఎసిఎస్ చైర్మన్ కేశన్న, ఎంపీటీసీ ఆదికేశవులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు గారి125వ జయంతి వేడుకలు



**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, మార్చి 16 :**
కేంద్రం లోని వాసవి కల్యాణ మండపం నందుఅమరజీవి పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మత్రి పల్లె రఘునాథ్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు .పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అమరావతిలో ఆవిష్కరించిన 58 అడుగుల పొట్టి శ్రీరాములు గారి కాంస్య విగ్రహ ఆవిష్కరణ దృశ్యాలను, ముఖ్యమంత్రి సందేశాన్ని రాజుణ స్క్రీన్ ద్వారా విద్యార్థులు, ప్రజలు వీక్షించారు. రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజుల పాటు పొట్టి శ్రీరాములు గారు చేసిన ఆమరణ నిరాహార దీక్ష మరియు త్యాగాన్ని కలెక్టర్ కొనియాడారు. నేటి తరం విద్యార్థులు ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ,ఆర్డీఓ సువర్ణ,పుట్టపర్తి తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt). (A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710